కర్నూలు | నంద్యాల
వార్త
20 డిసెంబర్ 2025 శనివారం పేజీలు 4

## పరమ శివుని ఆశీస్సులు పొందడం ఆనందం : ఎన్నికల ప్రధాన కమిషనర్




**శ్రీశైలంప్రాజెక్టు, డిసెంబరు19, ప్రభాతవార్త**
శ్రీభ్రమరాంబ సమేత మల్లికార్జునస్వామివారి దర్శనం చేసుకోవడం తనకు తన కుటుంబానికి లబించిన గొప్ప ఆదృష్టమని బారత ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ అన్నారు. శుక్రవారంనాడు సతి సమేతంగా దర్శనం అనంతరం



భ్రమరాంబ అతిధి గృహంలో పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. ముందుగా అతిధి గృహం వద్ద రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వివేక్ యాదవ్, నంద్యాల జిల్లా కలేక్టర్ రాజకుమారి, జిల్లా ఎస్పి సునీల్ షెరాన్, జెసి కొల్లాబత్తుల కార్తీక్, శ్రీశైలదేవస్థానం ఈఓ ఎం.శ్రీనివాసరావు తదితరులు పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు. తదుపరి జ్ఞానేష్ కుమార్ మాట్లాడుతూ శ్రీశైల దేవస్థానంలో శివశక్తుల దర్శనం తనకు, తన కుటుంబానికి మరపురాని అనుభూతిగా నిలుస్తుందని పేర్కన్నారు.



## మంత్రాలయంలో పేదలతో..
## చెలగాటం ఆడుతున్న.. ప్రజాప్రతినిధులు..?


: అధికారులు పేదలకు అందని ద్రాక్షగా మారిన ఇంటి స్థలాలు,
: ఆన్లైన్లో పేరు ఉన్న ఇంటి స్థలాల పట్టాలు లేవు,
: మళ్లీ అప్లై చేసుకుందామన్న పేర్లు ఆన్లైన్లో చూపిస్తున్న వైనం,
: మంత్రాలయం ఎమ్మెల్యే గారు జర మంత్రాలయం ప్రజలను చూడరా..?



**మంత్రాలయం టౌన్, డిసెంబరు19, ప్రభాతవార్త :**
పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో పేదలతో చెలగాటమాడుతున్న ప్రజాప్రతినిధులు..? అధికారులు..? పేదలకు అందని ద్రాక్షగా మారిన వైనం నాడు వాలంటరీ ద్వారా మీరు మీ ప్రభుత్వం ఏలిముద్ర వేసిన పాపానికి ఆన్లైన్లో వాళ్ళకి ఇంటి స్థలాలు పేరు మంజూరు ఉన్న, ఇంటి స్థలాల పట్టాలు వారికి అందని ద్రాక్షగా మారిందని మహిళల ఆవేదన చెందుతున్నారు. అలాగే మంత్రాలయం శాసన సభ్యులు వై బాలనాగ రెడ్డి గారు, నాటి, వాలంటరీ ద్వారా జగన్మోహన్ రెడ్డి గారు మీరు పేదలకు పట్టాలి ఇచ్చిన మీరు ఆన్లైన్లో పేరు ఉన్న నాలుగు సార్లు గెలిపించిన మీకు. మా మీద పట్టాలు మంజూరైనటువంటి ఇంటి స్థలాల పట్టాలు మాకు ఇప్పించరా అని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం పేదలకు పట్టాలు స్థలం కొంటుందో లేదో తెలియదు గాని, జగనన్న కాలనీలో జనసేన టిడిపి నాయకులు కబ్జాయితే కొనసాగుతుందని ఇప్పటికైనా ఇప్పటికైనా మీరు స్పందించకపోతే తప్ప మా బ్రతుకులు రోడ్డు పాలు కాకపోవడమే తప్ప మా కుటుంబాలు బాడుగల కట్టలేక ఇట్టి స్థలాలు లేక మళ్లీ ఇంటి స్థలం వస్తుందో రాదో తెలియక మహిళలు ఆవేదనతో మహిళలు మొరపెట్టుకుంటున్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వమైన, స్థానిక ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి గారేనా, ప్రభుత్వ అధికారులైన మొర వినరా అని మంత్రాలయం మహిళలు మొర పెట్టుకుంటున్నారు. మరి అధికారులు ప్రజాప్రతినిధులు కూటమి ప్రభుత్వ అధికారులు ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాల్సిందే మరి,

# వేడెక్కుతున్న..రాజకీయం..!

- సీటు ఇవ్వకపోతే.. ఇండిపెండెంట్ గా పోటీ
- ఆసీనియర్ నేతలకు ఇస్తే.. పోటీకి దూరం
- రాజీవ్ రెడ్డిని కొనసాగిస్తే .. ఎన్నికల బరిలో దిగుతా..
  ధరణిధర రెడ్డి
- వైసీపీ సీనియర్ నేతల్లో మొదలైన గుబులు
- చివరికి ఎవరి వ్యూహం బలపడుతుందో..?



**కర్నూలు ప్రభాతవార్త ప్రతినిధి :**

**దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవడం రాజకీయ నాయకులకు వెన్నతో పెట్టిన విద్య. ఆ జిల్లాలోని ప్రతిపక్ష పార్టీ సీనియర్ నేతలు ఇదే ట్రెండ్ ఫాలో అవుతున్నారట. ఇంకొకరు మధ్యలో దూరకుండా వారసులను లైన్లో పెట్టేందుకు ముందుగానే కర్చీఫ్ వేస్తున్నారు. ఎమ్మిగనూరు నియోజకవర్గంలో చెన్నకేశవరెడ్డి మనవడు రాజీవ్ రెడ్డిని ఇంచార్జీగా కొనసాగిస్తే.. ఎన్నికల బరిలోకి దిగి ఇండిపెండెంట్ గా పోటీ చేస్తానంటున్న ఆ యువ నేత ఏవరో ఈ స్టోరీలో చూద్దాం.**



రాజకీయాల్లో వారసత్వమేమీ కొత్త విషయం కాదు. కొందరు వారసులు తమవంతు కోసం ఎదురుచూసి రాజకీయాల్లోకి వస్తే.. మరికొందరు ఇష్టం లేకపోయినా.. అనివార్యంగా రావాల్సి వస్తుంది. వారసులను రంగంలోకి దించేందుకు అనేక కారణాలు ఉంటాయి. రాజకీయాల్లో క్రియాశీలక పాత్ర పోషించిన తల్లీ/తండ్రీ/ మామ/ తాత/ బంధువులు ఎవరైనా ఆకస్మికంగా మరణించినా లేక అనారోగ్య సమస్యలు తలెత్తినా.. వారి వారసులు తెరమీదకు రావాల్సి ఉంటుంది.

**వారసులను ప్రోత్సహిస్తోన్న సీనియర్ నేతలు..!**
ఎమ్మిగనూరు, మంత్రాలయం నియోజకవర్గాల్లో ప్రస్తుతం మాజీ, సిట్టింగ్ ఎమ్మెల్యేల కంటే వారి వారసులు రాజకీయంగా చురుకైన పాత్ర పోషిస్తున్నారు.



2029 ఎన్నికల కోసం ఇప్పటి నుంచే తనయులను సిద్ధం చేస్తున్నారట.

• వివరాలు 2లో

## అంగన్‌వాడీ టీచర్లు బాధ్యతతో విధులు నిర్వహించాలి

– టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి
– అంగన్‌వాడీలకు నూతన మొబైల్‌లు పంపిణీ



**మంత్రాలయం, డిసెంబరు 19, ప్రభాతవార్త;**
నియోజకవర్గంలో పనిచేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు అందరూ తమ విధులను బాధ్యతగా నిర్వహించాలని టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మాధవరం గ్రామంలో ఉన్న టీడీపీ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గంలోని అంగన్‌వాడీ టీచర్‌లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌతాళం, కోసిగి, పెద్దకడబూరు, మంత్రాలయం నాలుగు మండలాల్లోని అంగన్‌వాడీ టీచర్‌లు, ఆయాలు విధులకు సక్రమంగా హాజరుకావడం లేదంటూ ఫిర్యాదులు వచ్చాయన్నారు. కావునా ఎవరు కూడా తమ విధుల పట్ల నిర్లక్ష్యం వహించరాదన్నారు. పిల్లలు, బాలింతలకు సకాలంలో పౌష్టికాహారాన్ని అందించాలన్నారు. మరోమారు ఇలాంటి ఫిర్యాదులు రాకుండా చూడాలని సీడీపీఓ రాజేశ్వరిని ఆదేశించారు. అనంతరం ప్రభుత్వం మంజూరు చేసిన నూతన మొబైళ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్‌లు వీరగోవిందమ్మ, భాగ్యలక్ష్మిభాయి, కాత్యాయిని అధిక సంఖ్యలో అంగన్‌వాడీ టీచర్‌లు పాల్గొన్నారు.

## రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి పనులను పరిశీలించిన జేసి..

– భూములను కోల్పోయిన రైతులతో చర్చించిన జేసి..

**ఐరన్‌గల్(కోసిగి), డిసెంబరు 19, ప్రభాతవార్త :**
మండల పరిధిలోని ఐరన్‌గల్ రైల్వే స్టేషన్ సమీపంలో జరుగుతున్న ఫ్లైఓవర్ బ్రిడ్జిని శుక్రవారం జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖ్వామర్, ఆదోని సబ్ కలెక్టర్ అజయ్‌కుమార్‌లు పరిశీలించారు.. జరుగుతున్న పనులు వేగవంతం చేయాలన్నారు..కాగాఈ ఓవర్ బ్రిడ్జి పనుల కొరకు భూసేకరణ చట్టం కింద 5 ఎకరాల భూమిని సేకరించడం జరిగింది..ఈ భూమి సుమారు16 మంది రైతులకు సంబందించడంతో వారితో జేసి మాట్లాడారు..భూమిని కోల్పోయిన రైతులకు నష్ట పరిహారం ఇచ్చే విషయాన్నిరైతులతో చర్చించారు..భూములు కొల్పోయిన రైతులకు వెంటనే ప్రభుత్వం నుండి పరిహారం అందించేందుకు కృషి చేస్తామన్నారు..అనంతరం రైల్వే ఇంజనీరుతో మాట్లాడి కోసిగి మండల సర్వేయర్ శ్రీనివాసుల నుండి వివరాలను తీసుకున్నారు.. దీనికి సంబందించిరికార్డులను తనిఖీ చేసి పనులు వేగవంతం చేయాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో కోసిగి తహశీల్దార్ వేణుగోపాల్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొనా న్నరు..



## శ్రీశైలం దర్శన వేళలో మార్పులు : ఈఓ శ్రీనివాసరావు

**శ్రీశైలంప్రాజెక్టు, డిసెంబరు19, ప్రభాతవార్త :**
శ్రీశైలక్షేత్రంకు తరలివచ్చే భక్తుల విన్నపం మేరకు శ్రీస్వామివారి స్పర్శదర్శన సమయాలను పెంచుతూ దర్శన వేళలో మార్పులు చేయడం జరిగిందని శ్రీశైలదేవస్థానం ఈఓ ఎం.శ్రీనివాసరావు తెలిపారు. ప్రతి శని, ఆది, సోమవారాలు, పర్వదినాలు మరియు ప్రభుత్వ సెలవురోజులలో(ప్రత్యేక రోజులల్లోతప్ప) నిర్దిష్ట వేళలలో మూడు విడతలుగా భక్తులకు శ్రీస్వామివారి స్పర్శదర్శనానికి అవకాశం కల్పించడం జరిగిందని అన్నారు. ఉదయం 4.30 నుండి 6.00 గంటల వరకు శ్రీస్వామివారి అలంకార దర్శనం, వి.ఐ.పి బ్రేక్ ఉదయం 6.30 నుండి 7.00 ల వరకు శ్రీస్వామివారి స్పర్శదర్శనం. మెదటి విడత ఉదయం 7.00 నుండి గం.8.30, 10.30 వరకు శ్రీస్వామివారి స్పర్శదర్శనం. విఐపి బ్రేక్ 10.30 నుండి 11.30 వరకు శ్రీస్వామివారి స్పర్శదర్శనం. రెండవ విడత ఉదయం 11.45 నుండి మధ్యాహ్నం 2.00 ల వరకు శ్రీస్వామివారి స్పర్శదర్శనం, 2.00 నుండి 4.00ల నుండి 7.00ల వరకు శ్రీస్వామివారి అలంకార దర్శనం, విఐపి బ్రేక్ రాత్రి 7.45 నుడి గం.9.00ల వరకు శ్రీస్వామివారి అలంకార దర్శనం, మూడవ విడత గం.9.00 ల నుండి గం.11.00ల వరకు శ్రీస్వామివారి స్పర్శదర్శనం కల్పించబడిందని తెలిపారు. శ్రీస్వామివారి స్పర్శదర్శన సమయాలు అమలు జనవరి 2026వ సంవత్సరం నుండి అమలు చేయడం జరుగుతుందని చెప్పారు. అదే విధంగా భక్తులు ఆన్‌లైన్ టికేట్ల కోసం రాష్ట్ర దేవదాయశాఖ అధికారిక వెబ్‌సైట్ డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ ఏపి టెంపుల్స్. ఏపి.గోవి. ఇన్ లేదా దేవస్థానం అధికారిక వెబ్‌సైట్ డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ శ్రీశైలదేవస్థానం. ఓఆర్‌జిలను మాత్రమే వినియేగించుకోవాలని అన్నారు. మనమిత్ర వాట్సాప్ (9552300009) ద్వారా కూడా శ్రీస్వామివారి స్పర్శదర్శనం, అతిశీఘ్రదర్శనం, శీఘ్రదర్శనం, టికేట్లను మరియు ఆర్జితసేవా టికేట్లను పొందవచ్చునని పేర్కన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా శ్రీశైలదేవస్థానం ఉద్యోగులకు కూడా ప్రత్యేక విధులను కూడా కేటాయించడం జరిగిందని అన్నారు.



## కర్నూలు జిల్లా భారీగా గంజాయి సాగు..!

: గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్న పోలీసులు.

**కర్నూలు సీటీ ప్రభాతవార్త డిశంబరు 19:**
కర్నూలు జిల్లాలో చిప్పగిరి మండలం దేగులపాడులో మిరప పంట లో అంతర పంటగా గంజాయి. ఈ గంజాయి సాగు వెనుక ఎవరున్నారో పోలీసులు విచారణ చేస్తున్నారు. శివయ్య పొలంలో స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు




## కర్నూలు పోలీసులకు.. రాష్ట్రస్థాయి అవార్డులు..!

**రాష్ట్ర స్థాయి అవార్డ్ ఫర్ బెస్ట్ ఇన్ క్రైమ్ డిటెక్షన్‌కు.. ఉలిందకొండ ఏటీఎం దొంగతనం కేసు ఛేదనకు గుర్తింపు**

**కర్నూలు, డిసెంబర్ 19, ప్రభాతవార్త :**
రాష్ట్ర వ్యాప్తంగా కీలక నేరాల దర్యాప్తులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు కర్నూలు జిల్లా పోలీసులకు ప్రతిష్టాత్మక రాష్ట్ర స్థాయి "అవార్డ్ ఫర్ బెస్ట్ ఇన్ క్రైమ్ డిటెక్షన్ " లభించింది. 2025 సంవత్సరం తొలి త్రైమాసికం (జనవరి–మార్చి)కు గాను ఉలిందకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఏటీఎం దొంగతనం కేసును సమర్థవంతంగా ఛేదించినందుకు కర్నూలు జిల్లా పోలీసు విభాగం ఈ అవార్డుకు ఎంపికైంది. మంగళగిరిలోని డీజీపీ ప్రధాన పోలీస్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా చేతుల మీదుగా కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్, కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అవార్డును స్వీకరించారు. ఈ సందర్భంగా కేసు దర్యాప్తులో చురుగ్గా వ్యవహరించిన పోలీసు అధికారులు,



సిబ్బందిని డీజీపీ అభినందించారు. ఈ అవార్డులు పొందిన వారిలో కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్, కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, డీఎస్పీ జె. బాబు ప్రసాద్, కర్నూలు రూరల్ సీఐ చంద్రబాబునాయుడు, ఉలిందకొండ ఎస్సై ధనుంజయ, ఓర్వకల్లు ఎస్సై సునీల్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా డీఐజీ కోయ ప్రవీణ్, ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ, ఈ అవార్డు జిల్లా పోలీసు విభాగానికి గర్వకారణమని పేర్కొన్నారు. కేసు ఛేదనలో కృషి చేసిన అధికారులు, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ గుర్తింపును స్ఫూర్తిగా తీసుకుని జిల్లాలో నమోదయ్యే మరిన్ని కేసులను వేగంగా, సమర్థవంతంగా ఛేదించి జిల్లాకు మరింత పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## సీఎం కు బిజినెస్ రిఫార్మర్ అవార్డు రావడం తెలుగు రాష్ట్రాలకు గర్వకారణం

– కర్నూలు జిల్లా టీడీపీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి

**మంత్రాలయం, డిసెంబరు 19, ప్రభాతవార్త;**
ఆంధ్రప్రదేశ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్ అవార్డు రావడం తెలుగు రాష్ట్రాకలు గర్వకారణమని కర్నూలు జిల్లా టీడీపీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి అన్నారు. శుక్రవారం అమావాస్యను పురస్కరించుకుని రాఘవేంద్రస్వామి వారి దర్శనానికి మంత్రాలయంకు వచ్చారు. వీరు ముందుగా గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకుని పూజలు చేసి మంగళహారతి ఇచ్చారు. అనంతరం రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకున్నారు. వీరికి పీఠాధిపతులు సుబుదేంద్రతీర్థులు శేషవస్త్రం కప్పి ఫల మంత్రాక్షింతలతో ఆశీర్వదించారు. అనంతరం టీడీపీ మండలాధ్యక్షులు పన్నాగ వెంకటేష్‌స్వామి స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రముఖ ఆంగ్ల మీడియా సంస్థ ఎకనామిక్స్ టైమ్స్ వారు రిఫార్మర్ అవార్డు సీఎం చంద్రబాబుకు ఇవ్వడం రాష్ట్రానికి గర్వకారణమన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం నవతరం భవిష్యత్ కోసం ఆయన అమలు చేస్తున్న పాలన విధానాలు పారిశ్రామికాభివృద్ధికి చేపడుతున్న సంస్కరణలు సత్ఫలితాలనిస్తాయన్నారు. ఈ పురస్కారం ద్వారా రాష్ట్రానికి ఒక బ్రాండ్ అంబాసిడర్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిలుస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మల్లికార్జున, బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు అమరనాథ్‌రెడ్డి, బీసీ సెల్ జనరల్ సెక్రటరీ వట్టెప్ప నరసింహ, మీడియా కోఆర్డినేటర్ విజయరామరెడ్డి, వార్డు మెంబర్ చిన్న భీమ, స్కూల్ చైర్మన్ గనెంకటి గుర్రాజు, టీడీపీ సీనియర్ నాయకులు వట్టప్ప చిన్నసుంకప్ప, ఏబు, తిక్కస్వామి, సునన్న రామకృష్ణ పాల్గొన్నారు.



## బాల్య వివాహాలతో.. భవిష్యత్తు నాశనం

**కర్నూలు లీగల్, డిసెంబర్ 19, ప్రభాత వార్త:**
" బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ " జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు ఆంధ్రప్రదేశ్ స్టేట్ లీగల్ సర్వీసెస్ వారి ఆదేశాల మేరకు బాల్య వివాహ నిర్మూలనకు వందరోజుల జాతీయ ప్రచార కార్యక్రమంలో భాగంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు అధ్యక్షులు జి. కబర్థి, కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి గారి చేతుల మీదుగా బాల్య వివాహ రహిత భారత్ బ్యానర్ మరియు పోస్టర్స్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జి మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల తమ భవిష్యత్తు కాకుండా పిల్లల భవిష్యత్తు కూడా నాశనం అవుతుందన్నారు. 18 సంవత్సరాల లోపు పెళ్లి చేసుకుంటే బాలిక ఆరోగ్యం దెబ్బ తినడమే కాకుండా గర్భవతి అయితే గర్భంలోనే శిశువు మరణించే అవకాశం ఉందన్నారు. ఒకవేళ జన్మించిన అంగవైకల్యం లేదా బుద్ధి మాంద్యంతో జన్మించే అవకాశం ఉందన్నారు. బాల్యవివాహాలు వ్యతిరేకించడం వల్ల ఎన్నో లాభాలు ఉన్నాయన్నారు. బాల్య వివాహాలు చేసుకుంటే ఎన్నో నష్టాలు ఉన్నాయని వివరించారు. బాలల సహాయం కోసం విడుదల చేసిన ఈ పోస్టర్లను జిల్లాలోని ప్రతి స్కూల్ నందు ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ సదస్సులో శ్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ విజయ, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ శారద, గ్రేడ్ వన్ సూపర్వైజర్ రాజేశ్వరి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ జుబేదా బేగం, లీగల్ ఎయిడ్ మెంబర్ డాక్టర్ రాయపాటి శ్రీనివాసులు పాల్గొన్నారు.



# అప్పట్లో ఆదోని జిల్లాను అడ్డుకున్న సాయిప్రసాద్‌రెడ్డి..

– నేడు రెండు నాలుకల మాటలు... – బీజేపీ నాయకుల మండిపాటు



**ఆదోనిటౌన్, డిసెంబరు 19, ప్రభాతవార్త;** అప్పట్లో ఆదోని జిల్లాను అడ్డుకున్నది మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డేనని, నేడు రెండు నాలుకల మాటలు మాట్లాడడం సాయిప్రసాద్‌రెడ్డికే చెల్లించిందని బీజేపీ నాయకులు ఆరోపించారు. ఆదోని ఎమ్మెల్యే కార్యాలయంలో బీజేపీ జనతా పార్టీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బీజేపీ మాజీ జిల్లాధ్యక్షులు కునిగిరి నీలకంఠ, ఆదోని మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ ఆదూరి విజయ్‌కృష్ణ మాట్లాడుతూ వైసీపీ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి ఆదోని ప్రజలను తీవ్రంగా మోసం చేశారన్నారు. సాయిప్రసాద్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఆదోని యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. ఉద్యోగాలు లేక యువకులు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అలాగే ఆదోని జిల్లా సాధన విషయంలో కూడా ఆయన ద్వంద వైఖరి అవలంభించారని, అప్పట్లో జిల్లా ఏర్పాటుకు అడ్డుపడి నేడు మాత్రం ఆదోని జిల్లా కావాలి అంటూ రెండు నాలుకల ధోరణితో మాట్లాడుతున్నారన్నారు. ఆదోని ప్రజల నమ్మకాన్ని దెబ్బతీసిన వ్యక్తి, ప్రజలకు నిజంగా సేవ చేస్తున్న ప్రస్తుత ఎమ్మెల్యే పార్థసారథిని విమర్శించే నైతిక హక్కు మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డికి లేదన్నారు. ప్రజల అభివృద్దే ల్యోంగా కేంద్ర ప్రభుఉతత్వ పథకాలను సక్రమంగా అమలు చేస్తూ ఆదోని అభివృద్ధికి కృషి చేస్తున్న బీజేపీపై తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ఈ సమావేశంలో సీనియర్ బీజేపీ నాయకులు దేశాయి చంద్రన్న, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉపేంద్రకుమార్, సీనియర్ నాయకులు మధుసూదన్‌శర్మ, ఆదోని నార్త్ మండలాధ్యక్షులు మహాదేవ్, సాదాపురం మండలాధ్యక్షులు ఉషారాజ్, నాయకులు తాయప్ప, ప్రశాంత్, లక్ష్మన్న పాల్గొన్నారు.

## వేడెక్కుతున్న..రాజకీయం..!

**(మొదటి పేజీ తరువాయి ) :** కేవలం జనాల్లోనే ఉండ కుండా అధికారక కార్యక్రమాల్లోనూ తనయులకు తర్ఫీదు ఇస్తున్నారు సీని యర్ నేతలు. కొన్ని అంశాలలో ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటున్నారు? దానివల్ల కలిగే లాభనష్టాలను ఏ విధంగా భేరీజు వేస్తున్నారో దగ్గరుండి గమనిస్తున్నారట. అదే ఇప్పుడు ఆయా నియోజకవర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది.

**మధ్యలో ఎవరైనా దూరిపోతారనే భయం? :** 2029 అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా టైమ్ ఉంది. కానీ.. మధ్యలో ఎవరైనా దూరిపోతారనే భయమో ఏమో.. వారసులను చాలా స్పీడ్ గా నియోజక వర్గాల్లో తిప్పేస్తున్నారు. ఆదమరిస్తే ప్రత్యామ్నాయ నేతలు తయారవుతారన్న భయంతో అదను చూసి తనయులను రాజకీయ అరంగ్రేటం చేయించి.. జనాలకు చేరువ చేస్తున్నారు. ముందే కర్చీఫ్ వేసి పదవి పదికాలాల పాటు తమ ఇంట్లోనే ఉండేలా జాగ్రత్త పడుతున్నారు ఎమ్మెల్యేలు.

**తగ్గేదేలే..! :** రేణుకను అసెంబ్లీ ఇంచార్జ్ గా తొలగించి కర్నూలు పార్లమెంట్ వైసీపీ ఇంచార్జ్ గా మార్చినా... ఆమె ఎమ్మిగనూరులోని పట్టు మాత్రం ఏమాత్రం తగ్గలేదు. రెగ్యులర్ నియోజకవర్గ పర్యటనలు, లోకల్ కౌన్సిలర్లు, జిల్లా నాయకులతో టచ్లో ఉండి తన ఆఫీసును పార్లమెంట్ ఇంచార్జ్ గా మార్చి పట్టువదలకుండా నాయకులకు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ ఆమె చేస్తున్న సేవలు బేష్ అంటున్నారు నియోజకవర్గ ప్రజలు. ఇది చెన్నకేశవరెడ్డి వర్గానికి అసహనం పెంచుతోందనే ఆరోపణలు ఉన్నాయి. **రాజీవ్ రెడ్డి కోసం పోరు..! :** వయసు మీద పడడంతో చెన్నకేశవరెడ్డి నాయకత్వ బాధ్యతలు కుటుంబ వారసుడు రాజీవ్ రెడ్డికు అప్పగించారు. రాజీవ్ రెడ్డిని అసెంబ్లీ ఇంచార్జ్ గా చేయించేం దుకు చెన్నకేశవరెడ్డి చేసిన లాబీయింగ్ వల్లే బుట్టాను స్థానభ్రంశం చేశారు అని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పుడు అదే ఆధిపత్యాన్ని కాపాడుకునేందుకు చెన్నకేశవ రెడ్డి వర్గం బుట్టా రేణుక వర్గంపై కఠినంగా వ్యవహరిస్తోందని స్థానిక నేతలు పేర్కొంటున్నారు. ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తా.. ధరణీరెడ్డి..!


ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని వైసీపీ పార్టీలో అటు చెన్నకేశవ రెడ్డి వర్గం.. ఇటు బుట్టా రేణుక వర్గం మధ్య నలిగిపోతున్న నాయకులు, కార్యకర్తలకు మరో పిడుగు పడింది. అవునా ఏంటి ఆ పిడుగు అని ఆలోచిస్తున్నారా..? ఎమ్మిగనూరు నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి బుట్టా రేణుక ను కాదని చెన్నకేశవ రెడ్డి మనవడు రాజీవ్ రెడ్డి కి ఇంచార్జీ భాద్యతలు అధిష్టానం అప్పగించడంతో మంత్రాలయం వై. బాలనాగిరెడ్డి కుమారుడు వై. ధరణీధర్ రెడ్డి ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తానని సమావేశంలో చెప్పడంతో ఎమ్మిగనూరు నియోజకవర్గంలో రాజకీయం మరింతగా వేడెక్కింది. నేను గతంలో ఎమ్మిగనూరు టికెట్ వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి ని కోరడం జరిగింది. ఎమ్మిగనూరు నియోజక వర్గానికి బిసి లకు రిజర్వేషన్ చేయడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం బుట్టా రేణుక ను కాదని. రాజీవ్ రెడ్డికి ఇంచార్జీ భాద్యతలు అప్పగించడం సరికాదని, పార్టీలో సీనియర్ నేతలు చెన్నకేశవరెడ్డి కుమారుడు జగన్ మోహన్ రెడ్డికి ఇచ్చినా, వై. రుద్రగౌడ్ కు ఇచ్చినా, లేదా చివరికి బుట్టా రేణుక కు ఇచ్చినా వారికి మద్దతు తెలుపుతూ నియోజకవర్గంలో పోటీ చెయ్యనని, రాజీవ్ రెడ్డి ని మాత్రం పార్టీలో కొనసాగిస్తే.. వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి ని టికెట్ ఇవ్వమని కోరుతా.. వినని పక్షంలో మా నాన్న, పెద్దనాన్న, మా అన్న సహకారంతో ఎమ్మిగనూరు నియోజకవర్గంలో మాత్రం ఇండిపెండెంట్ గా పోటీ చేయడం తథ్యం అన్నారు. నాయకుడు అంటే చుట్టపు చూపుగా ఎప్పుడో వచ్చే వాడు కాదు.. నిత్యం ప్రజల్లో ఉండేవాడని వై. ధరణి రెడ్డి ప్రజల్లో నమ్మకాన్ని పొందారు. అన్నా అన్న వారికి అండగా నిలబడతాడు. అలాంటి వ్యక్తి ఎమ్మిగనూరు నియోజకవర్గంలో పోటీ చేస్తే రాబోయే ఎన్నికల్లో వైసీపీ పార్టీకి చేదు అనుభవం ఎదురయ్యే పరిస్థితి కనిపిస్తుంది. ఎమ్మిగనూరు వైసీపీ లోపల పోటీ కాదు... ప్రతిష్ఠ అధికారం, పట్టు కోసం నడుస్తున్న యుద్ధం ఇది. ఈ పోరులో ఎవరు పైచేయి సాధిస్తారు?.. ఎవరి వ్యూహం బలపడుతుంది?ఎవరి వర్గం విస్తరిస్తుంది? ఎమ్మిగనూరులో రాజకీయాలు మరికొన్ని రోజుల పాటు హీటెక్కే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది.

## భాష్యం ఒలంపర్స్ ఇంట్రా స్పోర్ట్స్ మీట్ ప్రారంభం



**ఎమ్మిగనూరు. డిసెంబర్ 19, ప్రభాత వార్త:** ఎమ్మిగనూరు పట్టణంలోని వీవర్స్ కాలనీ మైదానంలో విద్యాసంస్థల అధినేత భాష్యం రామకృష్ణ, డైరెక్టర్ హనుమంతురావు ఆదేశాల మేరకు రాయలసీమ 5 జోన్ జెడ్ ఈవో మాచాని కవిత ఆధ్వర్యంలో అట్టహాసంగా భాష్యం జోనల్ ఒలంపర్స్ ఇంట్రా స్పోర్ట్ మీట్ శుక్రవారం ప్రారంభం అయ్యాయి. ఈ ప్రారోభ్యతవానికి ముఖ్య అతిధిగా డీఎస్పీ మర్రివాడ భార్గవి హజరైయ్యారు. జాతీయ, స్పోర్ట్స్ మీట్, స్కూల్ పతకాలను డీఎస్పీ అవిష్కరించి, ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. అలాగే క్రీడా జ్యోతిని వెలిగించి క్రీడలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మర్రివాడ భార్గవి మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు పుస్తకాలకే పరిమితం అవుతున్నారని చెప్పారు. ఇలాంటి తరుణంలో విద్యార్థులకు మానసికోల్లాసం, శారీరకదాదుర్యం కోసం క్రీడలను నిర్వహించటం శుభపరిణామం అన్నారు. బాలికలు బాలురతో సమానంగా అన్నిరంగాల్లో రాణిస్తున్నారని తెలిపారు. జోన్ జెడ్‌ఈవో మాచాని కవిత మాట్లాడుతూ విద్యాలయంలో విద్యతో పాటు ప్రతి సంవత్సరం విద్యార్థులకు క్రీడాపోటీలను నిర్వహించటంలో భాష్యం ముందుంటుందని చెప్పారు. ఈ పోటీల్లో ఆదోని1, ఆదోని2, డోన్, ఎమ్మిగనూరు బాష్యం స్కూల్సుకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనట్లు తెలిపారు. విద్యార్థులు వాలీబాల్, ఖోఖో, త్రోబాల్, టెన్నికాయిట్ పోటీల్లో పోటాపోటీగా తమ సత్తాలను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా స్కూల్స్ ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## సి.ఎం.చంద్రబాబు చేసిన సేవలకు గొప్ప గౌరవం



**తుగ్గలి,డిసెంబరు 19,ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కు బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్ అవార్డు రావడంపై బీసీ సెల్ మండల అధ్యక్షుడు సంఘాల కృష్ణ హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం సి.ఎం.కు ఆయన అభినంధనలు తెలిపారు. వినూత్న విధానాలతో ఆం ధ్రప్రదేశ్‌లో పెట్టుబడులను ఆకర్షించడంలో చంద్రబాబు కీలక పాత్ర పోషిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఏ.పి. సాధిస్తున్న గణనీయమైన ఆర్థిక అభివృద్ధికి ఈ అవార్డు ప్రతీకగా నిలిచిందన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కు బదులు ఏ.పి.అనుసరిస్తున్న స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ దేశానికే ఆదర్శ ప్రాయంగా నిలపడం ఖాయమన్నారు. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం భవిషత్తులో అన్ని రంగాలలో అగ్రగామిగా నిలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. పెట్టుబడిదారులకు విశ్వసనీయత పారదర్శకత కల్పించిన గొప్ప నాయకుడు చంద్రబాబు అని ఆయన తెలిపారు. రాష్ట్రాన్ని గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ హాబ్‌గా తీర్చిదిద్దేందుకు వినూత్న సంస్కరణలతో అన్ని రంగాలలో ఆదర్శంగా ఏపి ముందంజలో ఉందన్నారు. సి.ఎం.రాష్ట్రానికి చేసిన సేవకు ఇది గొప్ప గౌరవమని ఆయన తెలిపారు.

## నోటీసు ఇచ్చారు వచ్చా..



**నంద్యాల, డిశంబరు 19, ప్రభాతవార్తప్రతినిధి :** మీరు ఇచ్చిన నోటీసు పట్టుకుని నేను డైరీకి వచ్చారు. కాని నాముందుకు వచ్చి మాట్లాడే దౌర్యము లేక ఒక రూములో కూర్చోబెట్టి 10నిమిషాల తర్వాత వాయిదా వేస్తున్నట్లు చెప్పారు. శుక్రవారము భూమా జగత్ విఖ్యాత్‌రెడ్డి మాట్లాడుతూ తాను ప్రసిడెంట్‌గా చెల్లదని డిశంబరు 19న హాజరు కావాలని నోటీ ఇచ్చారు. దానిని పట్టుకుని నేను ఉదయమే ఇక్కడకు వచ్చారు. అయితే తనను ఒక రూములో కూర్చోబెట్టారు.అయితే ఇక్కడ త్రిమెన్ కమిటి ఏర్పాటు చేశామన్నారు. అ కమిటి కనుచూపు మేరలో కనిపించలేదని అరోపించారు. అయితే తర్వాత నోటీకు తిరిగి 29కి వాయిదా వేస్తున్నట్లు చెబుతున్నారు.దీనిబట్టి చూస్తే వారు నేను అడిగే ప్రశ్నాలకు సమదానము చెప్పలేక వాయిదా వేశారన్నారు. నాది చెల్లక పోతు యస్‌వి జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ఎలా చెల్లుతేఉందని ప్రశ్నించారు. ముందుగా నన్న నామినేషన్ వేయించలేదని చెప్పాన జగన్‌మోహన్‌రెడ్డి ఇక్కడ ఎన్నిక అయినట్లు నోటీ బోర్డులో ఎలా పేరు అతికించారని ప్రశ్నించారు. ఇక్కడ నంద్యాలలో దూరికి 30 ఎకరాలు అస్తులున్నాయి అలాగే కర్నూలులో కూడా అస్తి ఉందని కాని ఇక్కడ మేనేజరు కోర్టులో విజయా దూరకి అస్తులు లేవని ఎలా చెబుతారని ప్రశ్నించారు. అయితే గత కొద్ది రోజుల క్రితము యస్‌వి జగన్ తాను డైరీ అస్తులు కబ్జా చేసి ఉంటే తన అస్తులన్నీ కార్మికులకు వ్రాసి ఇస్తాని చాలెంజీ చేశారు నేను దానికి స్వీకరిస్తున్నానని వచ్చి జవాబు చెప్పాలి కదా? ఇక్కడ చాలా మంది తెలుగు తమ్ముళ్లు కార్మికులకుగా పని చేస్తు వారికి 20వేలు మాత్రమే జీతము ఇస్తున్నారు అదే యస్‌వి జగన్‌మోహన్‌రెడ్డి వచ్చిన పిదప అయనను పొడితే వారికి 40 వేలు 50వేలు జీతాలు ఇస్తున్నారని అరోపించారు. అయన చాలెంజీ ఎప్పుడు నిలబెట్టుకుంటారు. కార్మికులకు అయన అస్థి ఎప్పుడు వ్రాసి ఇస్తాడని ప్రశ్నించారు.తాను మాత్రమే ఎప్పుడైన డైరకి వస్తా నేను పాలు పోసే రైతునుకాబట్టి ఎప్పడైన వచ్చి మిమ్ములను ప్రశ్నిస్తాని అన్నారు.

## ఇంటరు పరీక్షలు పిబ్రవరి 23నుండి మార్చి 24వరకు

**నంద్యాల, డిశంబరు 19, ప్రభాతవార్తప్రతినిధి :** ఇంటరు మీడియట్ పరీక్షలు పిబ్రవరి 23నుండి మార్చి 24 వరకు నిర్వహిస్తున్నట్లు ఎపి ఇంటరుమీడియట్ బోర్డు ప్రకటించింది. వచ్చే ఏడాది పిబ్రవరి 23న ఇంటరు మొదటి సంవత్సరము పరీక్షలు కాగా 24నుండి రెండవ సంవత్సరము పరీక్షలు అరంభమై మార్చి24తో ముగియనున్నాయని ఇంటరుమీడియట్ బోర్డుప్రకటించింది.

## డోన్ మార్కెట్ యార్డు చైర్మన్ రేణుక లావణ్య



**డోన్(నంద్యాల) ,డిశంబరు 19, ప్రభాతవార్తప్రతినిధి ;** నంద్యాల జిల్లా డోన్ మార్కెట్ యార్డు ఎట్టకేలకు చైర్మన్‌గా రేణుక లావణ్యను నియమిస్తు ప్రభుత్వం ఉత్వర్వులు జారీ చేసింది. గత మార్కెట్ యార్డు చైర్మన్ సతీమణి అయిన రేణుక లావణ్యను ఎంపిక చేయడములో కోట్ల సంపూర్ణ సహకారము ఉంది. గత సాదారణ ఎన్నికల సమయం కంటే ముందు చైర్మన్ కొనసాగిన రాజామూర్తి తన పదవికి రాజీనామా చేసి కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి విజయానికి శ్రమించారు. అయితే కూటమి ప్రభుత్వం ఏర్పడి దాదాపు 18 నెలలు అయిన కూడా తర్జన భర్జనలతో కాలము గడిచిన కూడా ఎట్టకేలకు యంయల్‌ఎ తన పట్టు సాదించుకుని మాజీ చైర్మన్ రాజా మూర్తిసతీమణి అయిన రేణుక లావణ్యకు చైర్మన్ పదవి కట్ట బెట్టారు దీనితో డోన్‌లో తెలుగు తమ్ముళ్లు సంబరాలు చేసుకుంటున్నారు.

## పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



**వెలుగోడు,డిసెంబరు 19,ప్రభాతవార్త:** ఈ నెల 21న జరిగే పల్స్‌పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైద్యాధికారి డాక్టర్ జహీర్‌వాలి, డాక్టర్.నజీర్ అహ్మద్ తెలిపారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పల్స్ పోలియో కార్యక్రమంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. 21న శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి వెలుగోడు, వెల్పనూరు బూత్‌లలో ప్రారంభిస్తారని వారు తెలిపారు. మొదటి రోజు అనంతరం 22, 23,న ఇంటింటికి తిరిగి పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో ఎం.పి.డి.వో. ఎంఈవో, ఏఎన్‌ఎం.లు, ఆశాలు, సూపర్‌వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలి-మాండ్ర



**నందికొట్కూరు,డిసెంబరు 19,ప్రభాతవార్త:** త్వరలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు నాయకులు కార్యకర్తలు సన్నద్ధం కావాలని నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్తా జయసూర్య, నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి దిశా నిర్దేశం చేశారు. శుక్రవారం మండల పరిధిలోని అల్లూరు గ్రామంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతు కార్యకర్త కృషి వల్లే నందికొట్కూరు నియోజకవర్గంలో 20 ఏళ్ళ తరువాత టిడిపి జెండా ఎగిరిందని ఆయన గుర్తు చేశారు. గత ప్రభుత్వంలో నాయకులు ఎన్ని కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేసిన మొక్కవోని ధైర్యం, ఆత్మ విశ్వాసంతో టిడిపిని గెలిపించారన్నారు. టిడిపి కార్యకర్తలు ఏ ఆపదలో ఉన్న తాను అండగా ఉంటానని, ఇదే స్ఫూర్థితో స్థానిక సంస్థల ఎన్నికలలో ఘన విజయం సాదిద్దామని ఆయన సిలుపు నిచ్చారు. అనంతరం మాండ్ర శివానందరెడ్డి మాట్లాడుతు కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం కోట్లు కర్చు చేస్తోందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తా చాటాలన్నారు. టిడిపి మండల కన్వీనర్ మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ వీరం ప్రసాద్‌రెడ్డి, సర్వోత్తమరెడ్డి, సత్యంరెడ్డి, వివిధ గ్రామాల నాయులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో పై అవగాహన ర్యాలీ



**మిడుతూరు,డిసెంబరు 19,ప్రభాతవార్త:** ఈ నెల 21న జరిగి పల్స్ పోలీయో కార్యక్రమం విజయవంతం చేయాలని వైద్య బృందం ర్యాలీ నిర్వహించారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్లు మాట్లాడుతు మిడుతూరు మండలంలో 31 పల్స్ పోలియో 31 పోలింగ్ కేంద్రాలు యందు 3445 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని కావున పిల్లల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడివో తెలిపారు.

## దాడి కేసులో ముద్దాయికి మూడు సంవత్సరాలు జైలు శిక్ష



**ఆలూరు,డిసెంబరు 19,ప్రభాతవార్త:** దాడి కేసులో ముద్దాయికి మూడు సంవత్సరాలు జైలు శిక్ష మరియు రూ.10 వేలు జరిమానా విధించారు. పత్తికొండ డిఎస్పీ వెంకటరామయ్య, ఆలూరు సి.ఐ.రవిశంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆలూరు పోలీసు స్టేషన్‌లో క్రైమ్ నెం. 49/2015యు/ఎస్326,307 ఐపిసి కేసులో ఆలూరు మండలం మొలగవల్లి గ్రామానికి చెందిన కురువ నౌనేపాటి ఇచ్చిన ఫిర్యాదు మేరకు బోయ సుధాకర్‌పై అప్పటి ధర్యాప్తు అధికారి ఎస్సై ధనుంజయ విచారణ జరిపి చార్జ్‌షీట్ దాఖలు చేశారు. అసిస్టెంట్ సెషన్స్‌కోర్టు ఆదోని వారు విచారణ జరిపి నేరం రుజువు కాబడినందున జడ్జి ముద్దాయికి మూడు సంవత్సరాలు జైలు శిక్ష మరియు రూ.10 వేలు జరిమానా విధించినట్లు ఆలూరు ఎస్సై మన్మథ విజయ్ తెలిపారు.

## భవ్య యజమాన్యం 104 ఎంఎంయు ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి



**రుద్రవరం, డిసెంబరు 19, ప్రభాతవార్తః** భవ్య యాజమాన్యం 104 ఎంఎంయు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేలా కూటమి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బైరం ప్రశాంత్, ఫైలట్ రవిశేఖర్ కోరారు. శుక్రవారం తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండల కేంద్రంలోని ప్రాధమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారి శివమోహన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని 104 ఉద్యోగుల సమస్యలు అధికారులకు తెలియజేసినందుకు 104 రాష్ట్రకార్యదర్శికి సస్పెన్షన లెటర్ ఇవ్వడం జరిగిందని వెంటనే సస్పెన్షన్ ఇచ్చిన లెటర్‌ను ప్రభుత్వం రద్దుచేస్తు ఆయనను విధులకు ఎక్కించాలని 104 ఉద్యోగులకు భవ్యయాజమాన్యం తగ్గించిన జీతాలు పూర్తిస్థాయిలో అమలు చేయాలన్నారు. 104 ఉద్యోగులక గతంలో ఇచ్చిన విధంగానే సంవత్సరాలనికి 15 కా ్యజువల్ లీవులు ఇవ్వాలన్నారు. పూర్తిస్థాయిలో 104లో బఫర్ ఉద్యోగులను తీసుకోవాలన్నారు. భవ్యయాజమాన్యం 7 నెలలు పూర్తియిన కానీ ఇప్పటివరకు ప్లేసిప్పులు, నియామక పత్రాలు, ఐడికార్డులు పూర్తిస్థాయిలో ఇవ్వలేదన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో 104 ప్రజలకు సంజీవినిగా ప్రభుత్వానికి మంచిపేరు తీసుకువస్తున్న 104 గ్రామ ప్రజలకు దీర్ఘకాలిక వ్యాధులతో బీపీ, షుగర్, ఫిట్స్ ఇతర సమస్యలతో బాధపడుతున్న ప్రజలందరికి మందులు పూర్తిస్థాయిలో అందేలాగ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. గతంలో అరబిందో యాజమాన్యం బకాయిలు పూర్తిస్థాయిలో ఇప్పించి ఉద్యోగులందరికి న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పైన తెలిపిన సమస్యలను పరిష్కారం కొరకు అధికారులకు పంపాలని రుద్రవరం ఆరోగ్యకేంద్ర వైద్యాధికారికి వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు.

## సీనియర్ అసిస్టెంట్‌గా నూర్ మహమ్మద్ బాధ్యతలు

**రుద్రవరం, డిసెంబరు 19, ప్రభాతవార్తః** రుద్రవరం మండల పరిషత్ కార్యాలయంలో నూతన సీనియర్ అసిస్టెంట్‌గా నూర్ మహమ్మద్ బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న షడ్రక్ బాబును డిప్యూటి ఎంపీడివో ఉన్నతాధికారులు పదోన్నతిపై రాజంపేటకు బదిలీ చేశారు. ఆయన స్థానంలో నంద్యాల డివిజన్ పిఆర్ కార్యాలయంలో టైపిస్టుగా విధులు నిర్వహిస్తున్న నూర్ మహమ్మద్‌కు సీనియర్ అసిస్టెంట్‌గా ఉన్నతాధికారులు పదోన్నతి కల్పించడంతో రుద్రవరం మండల పరిషత్ కార్యాలయానికి బదిలీ అయ్యారు. దీంతో ఆయన పూర్తిబాధ్యతలు స్వీకరించానన్నారు.

## 104 ఉద్యోగుల సమస్యలను పరిష్కారించాలి

**ఆస్పరి,డిసెంబరు 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలో 104 లో పని చేస్తున్న ఉద్యోగుల సమస్యలను పరిష్కారించాలని 104పైలెట్(డ్రైవర్) సలవప్ప డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రమైన ఆస్పరిలో ఆసుపత్రి వైద్యాధికారి డా.రఘురామిరెడ్డి కి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతు 104లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగికి 15 రోజులుగా క్యాజువల్ లీవ్ ఇవ్వాలని, 104 వాహానంలో బఫర్ ఉద్యోగులను తీసుకోవాలని, పని చేస్తున్న ఉద్యోగులకు పే స్లిప్పులు, నియామక పత్రాలు, ఐడి కార్డు ఇవ్వాలని కోరారు. గ్రామీణ ప్రాంతాలలో వ్యాధులతో భాధపడుతున్న రోగులకు 104 వాహానం ద్వారా మందులు సరఫరా చేయాలన్నారు. వివిధ కారణాల వల్ల విధుల్లో ఉన్న ఉద్యోగిని తీసేసిన వారిని కూడా తక్షణమే విధులలోకి తీసుకోవాలని, అన్ని డిమాండ్లను పరిషా ్కరించాలని ఆయన కోరారు.

## వైభవంగా శ్రీపత్తికొండ ఈరన్న స్వామి పడిపూజ



**పత్తికొండ,డిసెంబరు 19,ప్రభాతవార్త:** మండల పరిదిలోని మండిగిరి గ్రామ సమీపంలో వెలసిన పత్తికొండ ఈరన్నస్వామి పడిపూజ భక్త బృందం ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. స్వామివారి ఆలయంలో ఉదయం అభిషేకం, హోమం గణపతి హోమం సుబ్రమణ్యం స్వామి హోమము చేశారు. ఈరన్న ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేక వాహానంలో కూర్చోపెట్టి ఊరేగింపుగా డప్పులతో పాటలు పాడుతూ ఆలయం ఉట్టూ ఊరేగించారు. భక్తులు స్వామివారి నామస్మరణతో గ్రామం అంత మారుమ్రోగింది. అనంతరం భక్తులకు అన్నదాన వితేయడం కలకలం రేపింది.

## దేవదాయశాఖ భూమిలో అంతర పంటగా గంజాయి సాగు



**ఆలూరు,డిసెంబరు 19, ప్రభాతవార్త:** కర్నూలు జిల్లా చిప్పగిరి మండలం మారుమూల ఫ్యాక్షన్ గ్రామమైన దేగులపాడు గ్రామంలో దేవాదాయ శాఖకు చెందిన సర్వే నెబరు 176లో దాదాపు 30 ఎకరాలు రైతులు సాగుచేసుకుంటున్నారు. అందులో 18 ఎకరాలలో కంది, మిరప, పంటల్లో అంతర పంటగా గ్రామానికి చెందిన ఉనేబాది శివయ్య గంజాయి సాగుచేశారు. శుక్రవారం రాబడిన సమాచారంతో ఎస్సై సతీష్‌కుమార్ గ్రామానికి చేరుకొని విషయాన్ని సిఐ రవిశంకర్‌రెడ్డి, ఎక్సైజ్‌శాఖ సి.ఐ.లలితాదేవి లకు తెలియజేశారు. వెంటనే రెవిన్యూ అధికారులు ఇజాజ్ అహ్మద్, ఆర్.ఐ,సునీతలతో కలిస దేగులపాడు చేరుకొని గంజాయి సాగుచేసిన ప్రాంతాన్ని కూలీలతో గంజాయి మొక్కలను తీయించారు. రాష్ట్రంలో గంజాయి సాగుపై మాదక ద్రవ్యాలపై సి.ఎం, చంద్రబాబు నాయుడు అప్రమత్తం చేస్తుండగా ఇంత మొత్తంలో గంజాయి సాగు చేయడం కలకలం రేపింది.

## డిజిటల్ న్యాయం, ఈ ఫైలింగ్ వాటిపై విద్యార్థులకు అవగాహన ఉండాలి



**నంద్యాల, డిసెంబరు 19, ప్రభాతవార్త ప్రతినిధిః** డిజిటల్ న్యాయపాలన వలన వినియోగదారుల సమస్యలక సత్వరమే పరిష్కారం లభిస్తుందని విద్యార్థులు డిజిటల్ పాలన, ఈ ఫైలింగ్ వాటిపై అవగాహన కలిగి ఉండాలని నంద్యాల జిల్లా పౌర సరఫరాల అధికారి పేర్కొన్నారు. శుక్రవారం నంద్యాల సెయింట్ జోసఫ్ హైస్కూల్ నందు ప్రధాన అధ్యాపకురాలు రాగిణి అధ్యక్షతన వినియోగదారుల దినోత ్సవం పురస్కరించుకొని డిసెంబరు 18 నుంచి 24 వరకు నిర్వహిస్తున్న టువంటి వారోత ్సవాల్లో భాగంగా సెయింట్ జోసఫ్‌స్కూల్ నందు విద్యార్థిని విద్యార్థులకు డిజిటల్ పాలన వ్యవస్థపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి హాజరయిన జిల్లా పౌర సరఫరాల అధికారి జె రవిబాబు, జిల్లా వినియోగదారుల ప్రొటెక్షన్ కమిటీ అధ్యక్షుడు సయ్యద్ అమీర్‌బాష, హెచ్‌ఎం రాగిణి తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా సయ్యద్ అమీర్ బాష మాట్లాడుతూ డిజిటల్ న్యాయం అంటే ఈ కోర్టులు, వర్చువల్ విచారలు, ఈఫైలింగ్ వంటి సాంకేతికతల ద్వారా కేసులను వేగవంతంగా సమర్థవంతంగా పరిష్కరించడం జరుగుతుందన్నారు. ప్రధాన అధ్యాపకురాలు రాగిణి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సివిల్ సప్లయి మరియు కన్స్యూమర్ అఫైర్స్ అధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. జిల్లా పౌరసరఫరాల అధికారి జె రవిబాబు మాట్లాడుతూ కొనుగోలు చేసిన వస్తువులు నాణ్యతలో లోపం గానీ, కొలతల్లో తేడా గమనించినట్లయితే వెంటనే అధికారులను కలిసి ఫిర్యాదుచేసి పరిష్కారం పొందవచ్చన్నారు. అలా పరిష్కారం కానీ ఫిర్యాదులపైన వినియోగదారులు జిలా ్లస్థాయి కన్స్యూమర్ ప్రొటెక్షన్ కమిషన్‌లో ఫిర్యాదుచేసి న్యాయం పొందవచ్చని తెలిపారు. కార్య క్రమంలో పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన దుస్తులు పంపిణిచేసిన మాజీ సర్పంచ్



**పాములపాడు, డిసెంబరు 19, ప్రభాతవార్తః** పాములపాడు మండలం వేంపెంట గ్రామంలో దాదాపు 100 మంది విక లాంగులకు మాజీ సర్పంచ టేకూరి రామ సుబ్బమ్మ సింగపూరు తెలుగుసమాజం ఉపాధ్యక్షులు నాగేశ్వర్‌రావు సతీమణి రేణుకలు నూతన దస్తులను పంపిణి చేశారు. రేణుక మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వృద్దాప్య పెన్షన్లు, వికలాంగుల పెన్షన్లు పెంచడం జరిగిందన్నారు. ప్రతిసంవత ్సరం నూతన దుస్తులను వికలాంగులకు పంపిణి చేయడం జరుగుతుందన్నారు. వికలాంగులు దేనిలో తక్కువకాదని అన్నింటిలో ఎల్లప్పుడు రాణించాలన్నారు. కార్యక్రమంలో బూత్ కన్వీనర్ వినయ్‌కుమార్, నాయకుడు సుబ్బరావు, ప్రసాద్, చిన్నస్వామి, ఆచారి శేషిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోలియో చుక్కలు తప్పకుండా వేయించాలి



**కొత్తపల్లె, డిసెంబరు 19, ప్రభాతవార్తః** అప్పుడే పుట్టిన చిన్నారి నుండి ఐదు సంవత ్సరాల లోపు పిల్లలకు పోలియోచుక్కలు తప్పకుండా వేయించాలని గోకవరం ప్రభుత్వ వైద్యశాల వైద్యుడు డా.జుబేదా బేగం, డా.విజేంద్రలు అన్నారు. వారు శుక్రవారం మండల పరిధిలోని గోకవరం ప్రాథమిక వైద్యశాలలో పల్స్‌పోలియో కార్యక్రమంపై వైద్యసిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్డాఉతూ నిండుజీవితానికి రెండుచుక్కలు పోలియో అంతం మనందరి పంతం అని పోలియోను సమిష్టికృషితో తరిమేద్దామన్నారు. పోలియో చుక్కలు వేయించడం ప్రతిఒక్కరి బాధ్యతని పోలియో రహితంగా కొనసాగేందుకు ప్రతిఒక్కరు తమవంతు బాధ్యతగా పాల్గొంటారన్నారు. గోకవరం పిహెచ్‌సి పరిధిలోని ప్రతిచిన్నారికి టీకా రక్షణ పొందేలా కృషిచేయాలన్నారు. గోకవరం ప్రభుత్వ వైద్యశాల పరిధిలోని 1036 మంది చిన్నారులకు 9 సెంటర్లు ఏర్పాటు చేశామన్నారు. సూపర్‌వైజర్ మలమ్మ, టీబీ సూపర్‌వైజర్ చెరకు రవికుమార్, ల్యాబ్ టెక్నిషియన్ ప్రవీణ్, ఎంఎల్‌హెచ్‌పిలు, ఎఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొలిమిగుండ్లలో కొన్ని వెలగని సెంట్రల్ వీధిలైట్లు

**కొలిమిగుండ్ల, డిసెంబరు 19, ప్రభాతవార్తః** కొలిమిగుండ్ల మండల కేంద్రంలో రాంకో సిమెంట్ యాజమాన్యం వారు గతంలో సెంట్రల్ వీధిలైట్లను ఏర్పాటుచేసి గ్రామ పంచాయితీకి అప్పగించడం జరిగింది. అయితే అవి కొద్దికాలం కొన్ని వెలగక, కొన్ని వెలిగి తెరు దగ్గర నుండి ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు వరకు కొన్నివీధిలైట్ల వెలగక గ్రామస్థులు, ముసలివారు వెలుతురు లేక పలు ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. అధికారులు లేక గ్రామ సర్పంచ్ వెంటన చర్యలు సెంట్రల్ లైట్లు వెలిగేవిధంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. రాంకో వారు లక్షలరూపాయలు ఖర్చిచేసి సెంట్రల్ వీధి లైట్లను నిర్మించి గ్రామ పంచాయితీకి అప్పగిస్తే పంచాయితీ సర్పంచ్ గానీ, అధికారులు గానీ వీధిలైట్ల మెయింటెన్స్‌చేయకపోవడం విడ్డురమన్నారు.

## రాంబాబు సస్పెన్షన్ రద్దుచేయాలి



**ఆళ్లగడ్డ, డిసెంబరు 19, ప్రభాతవార్తః** రాష్ట్రంలోని 104 ఉద్యోగుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లినందుకు 104 రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెట్ల రాంబాబుకు సస్పెన్షన్ లెటర్ ఇవ్వడం జరిగిందని ఈ సస్పెన్షన్ లెటర్‌ను రద్దుచేసి వెంటనే విధుల్లో తీసుకోవాలని, అలాగే 104 ఉద్యోగులకు భవ్యయాజమాన్యం తగ్గించిన వేతనాలు యధావిధిగా పెంచి పూర్తిస్థాయిలో అమలుచేయాలని ఈవిషయాలు కటూమి ప్రభుత్వం దృష్టికితీసుకెళ్లాలని ప్రాధమిక ఆరోగ్య కేంద్ర మెడికల్ ఆఫీసర్ డా.ఫిరోజ్‌కు, 104 ఎంఎంయు ఉద్యోగులు, కార్తీక్, మహేష్ శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ 104 ఉద్యోగులకు గతంలో ఇచ్చినవిధంగా సంవత ్సరాలకు 15 క్యాజువల్ లీవులు ఇవ్వాలని పూర్తిస్థాయిలో 104 వాహనాల్లో బఫర్ ఉద్యోగులను తీసుకోవాలన్నారు. అలాగే భవ్యయాజమాన్యం వచ్చి 7 నెలలు పూర్తి అయినా ఇప్పటివరకు ప్లే సిప్పులు కానీ, నియామక పత్రాలు, ఐడి కార్డులు పూర్తిస్థాయిలో ఇవ్వలేదని వాటిని వెంటనే ఇవ్వాలని కోరారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో 104 ద్వారా వైద్యసేవలు, సంజీవినిగా అందిస్తు ప్రభుత్వానికి మంచిపేరు తెస్తున్నాయన్నారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధుడుతున ్న ప్రజలందరికి పూర్తిస్థాయిలో మందులు అందేలాగ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. గత అరబిందో యాజమాన్యం బకాయిలు కూడ పూర్తిస్థాయిలో ఇప్పించి ఉద్యోగులకు న్యాయం జరిగేవిధంగా ప్రభుత్వమే చర్యలు తీసుకోవాలని వారు డాక్టర్ ఫిరోజ్‌కు తెలిపారు.

# ప్రతి ప్రయాణం సురక్షితం: ఎస్ఐ రమేష్‌రెడ్డి..

**: హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలంటూ ప్రచారం : క్షేమంగా గమ్యం చేరడానికి 6 సూచనలు**





**కోసిగి, డిసెంబరు 19, ప్రభాతవార్త :** ప్రతి ప్రయాణం సురక్షితం కావాలని, క్షేమంగా గమ్యం చేరాలంటే ఆరు సూచనలు పాటించాలని ఇందుకు హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలంటూ కోసిగి ఎస్ఐ రమేష్‌రెడ్డి విస్తృత ప్రచారం చేపట్టారు.. కోసిగి మండలంలో ద్విచక్ర వాహన దారులకు హెల్మెట్ ధరింపుపై విస్తారంగా అవగాహన కార్యక్రమాలను చేపట్టారు.. ఎస్ఐ రమేష్ రెడ్డి కోసిగి మండల పరిధిలోని ప్రధాన రహదారులు, గ్రామ కేంద్రాలు, జన సంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో తిరుగుతూ ద్విచక్ర వాహన దారులను ఆపి హెల్మెట్ ధరించాల్సిన అవసరాన్ని వివరిస్తున్నారు.. దీనికి సంబందించి రాష్ట్ర పోలీసు శాఖ అధికారులు జారీ చేసి ఆరు సూచనలకు సంబందించి ఫ్లెక్సిలను కూడా ఏర్పాటు చేయడం జరిగింది. వాహనం నడిపేవారు మాత్రమే కాకుండ వెనుక కూర్చున్న వారు సైతం తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని అది ప్రతి ఒక్కరికి ఉపయోగమన్నారు. హెల్మెట్ అనేది కేవలం ట్రాఫిక్ రూల్ మాత్రమే కాదని, ఇది మన ప్రాణాలకు రక్షణ అన్నారు.. ఒక్క క్షణం నిర్లక్ష్యం వల్ల ఒక కుటుంబం మొత్తం జీవితాంతం బాధ పడాల్సిన పరిస్థితి రావొచ్చన్నారు.. ప్రస్తుతం చలి వాతావరణం తీవ్రంగా ఉండటంతో పాటు రోడ్లపై ప్రమాదాల అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ఈ సమయంలో హెల్మెట్ తలకు రక్షణంగా నిలుస్తుండన్నారు.. ప్రమాదం జరిగితే తలకు తీవ్ర గాయాలు కాకుండా ప్రాణాలను కాపాడే ప్రధాన సాధనం హెల్మెట్ మాత్రమేనన్నారు.. ఈలాంటి సూచనలు సేకరించి ప్రతి కూడలిల్లో ఫ్లెక్సిలను ఏర్పాటు చేసి వాహనదారులకు అవగాహన కల్పిస్తునా న్నరు.. గతంలో కంటే మిన న్గా రహదారుల పక్కవైపు ప్రమాదాల సూచికలను, సలహాలకు సంబందించిన వివరాలను ఏర్పాటు చేస్తూ ప్రమాదాల నివారణకు ఎస్ఐ రమేష్‌రెడ్డి కృషి చేస్తుండడంతో కోసిగి వాసులు అభినందనలు తెలుపుతున్నారు..

## ఆదోని జిల్లాతోనే పశ్చిమ ప్రాంత గ్రామాలు అభివృద్ధి సాధ్యం



**పెద్దకడబూరు, డిసెంబర్ 19, ప్రభాతవార్త :** ఆదోని జిల్లా చేస్తేనే పశ్చిమ ప్రాంత గ్రామాలు మరియు నియోజకవర్గాలు ఎమ్మిగనూరు మంత్రాలయం ఆలూరు పత్తికొండ లు అభివృద్ధి చెందుతాయని మండల దూదేకుల సంఘం నాయకులు పకీరప్ప దస్తగిరి కాజా హుస్సేన్ బడే సాబ్ నబీ మోదిన్ లు అన్నారు ఆదోని ప్రత్యేక జిల్లా చేయాలని జేఏసీ ఆధ్వర్యంలో ఎమ్మిగనూరులో చేపడుతున్న రిలే నిరాహార దీక్షలకు మద్దతు తెలిపి దీక్ష చేపట్టారు వారు మాట్లాడుతూ ఎన్ని ప్రభుత్వాలు మారినా పశ్చిమ ప్రాంతం అభివృద్ధికి నోచుకోలేదని ఆదోని జిల్లా అయితే నిధులు, ఉపాధి, నీళ్ల ,మెరుగైన వైద్య అవకాశాలు వస్తాయన్నారు పాలకుల నిర్లక్ష్యం వల్ల పశ్చిమ ప్రాంతం అభివృద్ధి చెందక ఇక్కడ ఉన్న ప్రజలు ప్రతి ఏటా సుదూర ప్రాంతాలకు వలసలు వెళ్ళుచున్నారని ఈ ప్రాంత ప్రజలు ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని సీఎం చంద్రబాబు నాయుడు ఆదోని జిల్లాగా ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు.

## ఆలయాల్లో అమావాస్య పూజలు



**హొలహర్వి, డిసెంబరు 19, ప్రభాతవార్త;** మండలంలోని గూళ్యం శ్రీ గాదిలింగేశ్వరస్వామి, బాపురం బసవేశ్వరస్వామి, క్షేత్రగుడి ఆంజనేయస్వామి, బలగోట బసవేశ్వరస్వామి దేవాలయాల్లో శుక్రవారం అమావాస్య పూజలు నిర్వహించారు. ఉదయం స్వాముల వారికి ఆకుపూజలు, పంచామృతాభిషేకం, గణపతిపూజ తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం స్వాములవారికి మంగళహారతులు, కోలాట, నందికోలు తదితర సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీ గాదిలింగేశ్వరస్వామి దర్శనం కోసం కర్ణాటక భక్తులు భారీగా తరలివచ్చారు. స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. భక్తుల కోసం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## 25న తెర్నెకల్‌లో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు

**దేవనకొండ, డిసెంబరు 19, ప్రభాతవార్త;** మండలంలోని తెర్నెకల్ గ్రామంలో క్రిస్మస్ పండగ సందర్భంగా రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు గ్రామ సర్పంచ్ అరుణ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ క్రిస్మస్ సందర్భంగా ఈనెల 25, 26వ తేదీల్లో గ్రామంలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు చేపడతామన్నారు. విజేతలకు మొదటి బహుమతి రూ.50 వేలు ఆలూరు ఎమ్మెల్యే బి.విరుపాక్షి చేతులమీదుగా, రెండో బహుమతి రూ.35 వేలు వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి తెర్నెకల్ సురేందర్‌రెడ్డి, మూడో బహుమతి రూ.25 వేలు వైఎస్సార్సీపీ రాష్ట్ర బూత్ కమిటీ సంయుక్త కార్యదర్శి కొత్త కాపు మధుసూదన్‌రెడ్డి, నాలుగో బహుమతి రూ.15 వేలు వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు, కేడీసీసీ బ్యాంకు మాజీ డైరెక్టర్ దాసరి లుముంబా, ఐదో బహుమతి రూ.10 వేలు గ్రామ సర్పంచ్ అయిన అరుణ్‌కుమార్, ఆరో బహుమతి రూ.5 వేలు వైఎస్సార్సీపీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ దేవనకొండ మండల ప్రెసిడెంట్ పులి నరేష్ చేతులమీదుగా అందిస్తున్నట్లు తెలిపారు. పోటీల్లో పాల్గొనే జట్లు 9642045942, 9985002691 నంబర్‌లను సంప్రదించి, రూ.1000 ఎంట్రీఫీజు చెల్లించి జట్ల పేర్లను నమోదు చేసుకోవాలన్నారు.

## నూతన ఎస్సై విద్య శ్రీ ని కలసిన యువకులు



**ఆదోని, డిసెంబర్ 19 ప్రభాతవార్త ;** పెద్ద తుంబలం పోలీస్ స్టేషన్‌కు ఇటీవల నూతనంగా నియమితులైన ఎస్సై విద్యా శ్రీని కుప్పగల్ నారా లోకేష్ యూత్ ఆధ్వర్యంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్సై విద్యాకి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామంలో శాంతిభద్రతలు పటిష్టంగా కొనసాగేందుకు తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని వారు భరోసా ఇచ్చారు. గ్రామాల్లో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు చోటు చేసుకోకుండా ప్రజలతో సమన్వయం చేసుకుంటూ పనిచేస్తామని పేర్కొన్నారు. దీనికి స్పందించిన ఎస్సై విద్యా శ్రీ మాట్లాడుతూ ప్రజలు, యువత సహకారం ఉంటేనే పోలీసింగ్ మరింత ప్రభావవంతంగా సాగుతుందని తెలిపారు. సమస్యలు ఉంటే నేరుగా పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని సూచించారు. ఎం. హనుమంతు, టీ. గోవర్ధన్, ఎం. తిక్క స్వామి, బి. రవి, ఎం. ఆంజనేయులు, ఎం. తిమ్మప్ప, టీ. రామకృష్ణ, ఎం. శ్రీనివాసులు, ఎం. వెంకటేశులు, ఎం. లక్ష్మణ పాల్గొన్నారు.

## ఆదోని జిల్లా సాధన జేఏసీ నాయకులకు టూ టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి కి వాగ్వాదం



**ఆదోని క్రైమ్, డిసెంబర్ 19, ప్రభాతవార్త. :** ఆదోని లో 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉంది ఎటువంటి ధర్నాలు, రాష్ట్ర రోకలు , బహిరంగ సభలు కానీ అనుమతి లేకుండా నిర్వహించకూడదని జేఏసీ నాయకులకు సూచించారూ అనుమతి లేకుండా ధర్నాలు చేస్తే కేసులు నమోదు చేస్తాం మూడు రోజులు ముందే అనుమతులు మీ సేవలో దరఖాస్తు చేసుకోవాలని పై అధికారులు అనుమతి ఇస్తే తగిన బందోబస్తు కూడా ఏర్పాటు చేస్తామని తెలిపిన ఆదోని టూటౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి.

## అంగన్వాడి కార్యకర్తలు బాధ్యతగా పనిచేయాలి



**పెద్దకడబూరు, డిసెంబర్ 19, ప్రభాతవార్త :** మండలంలో అయా గ్రామాల్లో అంగన్వాడి సెంటర్ లో పనిచేస్తున్న అంగన్వాడి కార్యకర్తలు మరింత బాధ్యతగా పనిచేయాలని సేవల్లో పారదర్శకత తీసుకొచ్చేందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అంగన్వాడి కార్యకర్తలకు స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేయడం జరిగిందని టిడిపి మండల అధ్యక్షులు బసలదొడ్డి మల్లికార్జున అన్నారు శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వము దూరదృష్టి తో అంగన్వాడి సిబ్బందికి స్మార్ట్ ఫోన్లు అందజేయడం జరిగిందని పిల్లలకు, గర్భవతులకు, తల్లుల ఆరోగ్యంపై దృష్టి సారించి మెరుగైన సేవలు అందించాలని ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది అన్నారు క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న అంగన్వాడి కార్యకర్తలను సాంకేతికంగా బలోపేతం చేస్తూ వారి సేవలకు గౌరవం తీసుకురావడం జరిగిందన్నారు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని పక్కదారి పట్టించకుండా పిల్లలు తల్లులకు 100 అందేలా అంగన్వాడి కార్యకర్తలు కృషి చేయాలన్నారు ఇందుకు సిడిపివోలు సూపర్వైజర్లు అంగన్వాడి సెంటర్లపై నిరంతరంగా పర్యవేక్షణ చేయాలన్నారు స్మార్ట్ ఫోన్లు అందుకున్న అంగన్వాడి కార్యకర్తలు అందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

## వినియోగదారుల హక్కులు, బాధ్యతలపై అవగాహన



**కర్నూలు విద్య, డిసెంబరు 19, ప్రభాతవార్తః** ప్రపంచ వినియోగదారుల దినోత్ స్వాన్ని పురస్కరించుకొని లీగల్ మె ట్రాలజి శాఖ, వినియోగదారుల సంఘాల సహకారంతో కర్నూలు మండల పరిధిలో వారోత్సవ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నగరంలోని దామోదర సంజీవయ్య స్మారక మున్సిపల్ కార్పొరేషన్ పాఠశాల, రైల్వేస్టేషన్ మరియు ఏపీఎస్‌ఆర్టీసి బస్టాండ్‌లలో వినియోగదారుల హక్కులు, బాధ్యతలు సరైన తూకం-కొలతలు, ప్యాకేజిడ్ వస్తువులపై తప్పనిసరిగా ఉండాల్సిన వివరాలు నాణ్యమైన వాణిజ్యవిధానాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. పాఠశాలలో విద్యార్థులకు చిన్నవయసు నుంచి వినియోగదారులకు చైతన్యం కలిగించేవిధంగా అవగాహన సదస్సు నిర్వహించారు. అలాగే రైలే వ్స్టేషన్, ఆర్టీసీ బస్టాండ్‌లలో ప్రయాణికులకు వినియోగదారుల హక్కులపై ప్రత్యక్ష అవగాహన కల్పించడం లీఫ్‌లెట్ల పంపిణి, మౌఖీక ప్రచార కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. అసిసె ్టంట్ కంట్రోలర్ లీగల్ మెట్రాలజి శ్రీరాముడు, ఇన్‌స్పెక్టర్, లీగల్ మెట్రాలజి మహమ్మద్ గౌస్, టెక్నికల్ అసిస్టెంట్ లీగల్ మెట్రాలజి ఎం బదియుద్దీన్, శాఖ సిబ్బంది పాల్గొని వినియోగదారులకు అవసరమైన సూచనలు, మార్గదర్శకాలు వివరించారు. అధికారులు మాట్లాడుతూ ప్రతి వినియోగదారుడు తన హక్కులను తెలుసుకొని సరైన తూకం, కొలతలు, తప్పనిసరిగా రసీదులు పొందడం ద్వారా మోసాలకు గురికాకుండా ఉండోచ్చని తెలిపారు. నగరంలో నిర్వహిస్తున్న ఈఅవగాహన కార్యక్రమాలు సమాజంలో వినియోగదారుల హక్కులపై మరింత చైతన్యం ఏర్పడుతుందని అధికారులు పేర్కొన్నారు.

## శ్రీశైల మల్లన్న దర్శించుకున్న ఎన్నికల కమిషనర్



**శ్రీశైలంప్రాజెక్టు, డిసెంబరు19, ప్రభాతవార్త :** భారత ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ దంపతులు శుక్రవారంనాడు శ్రీభ్రమరాంబ మల్లికార్జునస్వామిర్లను దర్శించుకునేందుకు శ్రీశైలంకు చేరుకున్నారు. అతిధి గృహం వద్ద రాష్ట్ర ప్రదాన ఎన్నికల కార్యదర్శి వివేక్ యాదవ్, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, ఎస్సి సునీల్ షెరాన్, జేసి కొల్లా బత్తుల కార్తీక్, ఆలయ ఈఓ ఎం.శ్రీనివాసరావులు పుష్పగుచ్ఛం అందజేసి ఘనస్వాగతం పలికారు. తదుపరి దేవాలయ ప్రాంగణంలోని గంగాధర మండపం వద్ద వేదపండితులు స్వాగతం పలికి జ్ఞానేష్ కుమార్ దంపతులకు విభూతి, కుంకుమ ధరింపజేసి ప్రదక్షిణాకార మార్గంలో ఆలయ అంతర్భాగానికి ఆహ్వానించారు. మొదట ధ్వజస్తంభంకు నమస్కరించి శివసంకల్పం, అనంతరం రత్నగర్బ గణపతి పూజ నిర్వహించుకున్నారు. తరువాత మూలవీరాట్ శ్రీ మల్లికార్జన స్వామి జ్యోతిర్లింగానికి పంచామృతాలతో లఘు రుద్రాబిషేకం, బిల్వార్చన, మల్లికార్జన పుష్పాలతో మహా మంగళ హారతి భక్తిశ్రద్దలతో దర్శనం చేసుకున్నారు. తదుపరి శ్రీభ్రమరాంబ అమ్మవారి ఆలయం కుంకుమార్చన నిర్వహించుకోని హారతి స్వీకరించారు.

**ఎమ్మిగనూరు మున్సిపాలిటీ**

**E- Procurement Tender Notice No.13/General Fund-2025-2026/E1, dt,19-12-2025**

మునిసిపల్ సాధారణ నిధులు నిధులతో 2 పనులు గాను రూ. 5.81 లక్షలతో అర్హులైన కాంట్రాక్టర్ల నుండి టెండర్లు స్వీకరించబడును. వివరాములకు వివరములకు..
apeprocurement.gov.in నుండి పొందగలరు.

కమీషనరు
ఎమ్మిగనూరు పురపాలక సంఘం

## అభివృద్ధిలోకి రావాలనే కలను సాకారం చేసుకోవాలి




**పగిడ్యాల, డిశంబరు 19,ప్రభాతవార్త :** కుటుంబాలు అభివృద్ధిలోకి రావాలనే కలను సాకారం చేసుకోవాలనీ ఏపిఎం కళావతి అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో 16వతేదీ ప్రారంభమైన విజన్ బిల్డింగ్ శిక్షణాకార్యక్రమం 19 శుక్రవారం ముగిసింది. మండల మహిళాసమాఖ్య అధ్యక్షురాలు నిర్మలాదేవి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఏపిఎం కళావతి మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ మహిళలు లక్షరూపాయల లోపు రుణాలు తీసుకుని సక్రమంగా సకాలంలో చెల్లించినట్లైతే వడ్డీ చెల్లించవలసిన అవసరంలేదనీ, సకాలంలో చెల్లించనిచో పావలావడ్డీ పడుతుందన్నారు. విజన్ బిల్డింగ్ శిక్షణా కార్యక్రమంలో పశుపోషణ, ఆస్తుల సృష్టి, ప్రవర్తనలో మార్పు, సుస్థిర జీవనోపాదాలు, సామార్థ్యాలపెంపు, సామాజిక భద్రతతోపాటు పలుఅంశాలపై సంఘసభ్యులతో చర్చించి అవగాహన కల్పించి కుటుంబాలను అభివృద్ధిలోకి తీసుకుని రావాలనే కలను సాకారం చేసుకోవడానికి మండల సమాఖ్యకు బడ్జెట్ రూ.1.25కోట్లు ఉందనీ వాటిని అర్హతకల్గిన పొదుపు గ్రూపు సభ్యులు సక్రమంగా చెల్లించేవారు తీసుకున్న రుణం కుటుంబాల అభివృద్ధికోసం వినియోగించుకోవాలనీ, లేకుండా అలంకరణకోసం నగలకు ఉపయోగించరాదనీ ఏపిఎం కళావతి సూచించారు. అనంతతరం మానవహారంలో బాల్యవివాహాలను వ్యతిరేకిస్తాం, 18యేళ్లు నిండాకనే ఆడపిల్లలకు వివాహం చేస్తాం, స్త్రీలపై జరిగే ఎటువంటి హింస్మనైనా ఎదరిస్తాం, అంటరాని తనాన్ని నిర్మూలిస్తాం, ప్లాస్టింక్ వాడకం నిషేధిస్తాం అనీ ప్రతిజ్ఞచేశారు. మండల మహిళా సమాఖ్య కార్యదర్శి నర్సమ్మ, సిసిలు జంగిలయ్య, శ్రీనివాసులు, నాగన్న, స్వర్ణ, ప్రకృతి వ్యవసాయ ఇన్‌చార్జ్ సుబ్బమ్మ, ఈపి మెంబర్స్, విఓఏలు, ఒబిలు పాల్గొన్నారు.

## షెడ్యూల్డ్ తెగల కమిషన్ సభ్యుల పర్యట



**కర్నూలు అర్బన్, డిసెంబర్ 19, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర షెడ్యూల్డ్ తెగల కమిషన్ పి. వెంకటప్ప ఈ నెల 21వ తేదీన కర్నూలు జిల్లాను సందర్శించనున్నారు. ఈ సందర్భంగా కర్నూలు పట్టణం బి. తాండ్రపాడు లోని గిరిజన భవనంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ తెగల సంక్షేమం సాధికారిత అధికారి దేవల్ల సురేష్ ఏ.పీ. రాష్ట్ర తెగల కమిషన్ విజయవాడ నుండి ఉత్తర్వులు వచ్చాయని తెలిపారు. కర్నూలు జిల్లాలోని గిరిజన ప్రజలు హాజరై తమ సమస్యలను వారి దృష్టికి తీసుకురావాలని తెలిపారు. గిరిజన నాయకులు, జిల్లా అధికారులు, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ సిబ్బంది, విద్యా సంస్థల ప్రిన్సిపాళ్లు, హెడ్‌మాస్టర్లు, వసతి గృహ సంరక్షణ అధికారులు, బోధనా-బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థులు తప్పనిసరిగా పాల్గొనాలని తెలిపారు.

## ఆధ్యాత్మిక చింతనతో సుఖసంతోషాలు సాధ్యం



**వెల్దుర్తి, డిసెంబర్19, ప్రభాతవార్త :** ఆధ్యాత్మిక చింతనతో జీవనం సాగిస్తే ప్రతి ఒక్కరికి సుఖసంతోషాలు సాధ్యమవుతాయని హిందూ ధర్మప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా కార్యనిర్వాహకులు డాక్టర్.మల్లువెంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం, హిందూ ధర్మప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లాశాఖ ఆధ్వర్యంలో మండలంలోని మదార్‌పురం వెంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం ప్రారంభమైన ధార్మిక కార్యక్రమాలు శుక్రవారంతో ముగించారు. మల్లువెంకట రెడ్డి మాట్లాడుతూ యువత తల్లితండ్రులను,గురువులను దైవంగా భావించా లన్నారు. భగవంతున్ని పూజించాలన్నారు.గోపూజ,కుంకుమార్చన చేశారు.ముఖ్యఅతిథిగా హాజరైన పర్యావరణ పరిరక్షణ విభాగ్ జిల్లా ప్రముఖ్ తోటహరిక్రిష్ణ మాట్లాడుతూ ప్రతి ఒక ్కరు ఇంట్లో తులసి మొక్కలు పెంచుకోవాలన్నారు. మదార్‌పురం గ్రామసర్పంచ్ జయలక్ష్మీ, గ్రామపెద్దలు రాంభూపాల్‌రెడ్డి, చంద్ర,ఆలయ కమిటీ నిర్వాహకులు, మహిళభక్తులు, ఆధ్యాత్మికవేత్త హరిసింహనాయుడు, భక్తులు రామానాయుడు, బోగోలు వెంకటరామిరెడ్డి, రామచంద్ర, జనార్ధన్‌రెడ్డి, రంగన్న పాల్గొన్నారు.

## స్పెషల్ ఇన్సిటివ్ రివిజన్ మ్యాపింగ్‌ను పూర్తి చేయండి



**దేవనకొండ, డిసెంబరు 19, ప్రభాతవార్త;** 2025 సంవత్సరానికి సంబంధించి ఓటర్ల జాబితాలో తప్పొప్పులను సరి చేసి, స్పెషల్ ఇన్సిటివ్ రివిజన్ మ్యాపింగ్‌ను పూర్తి చేయాలని తహసీల్దార్ సుదర్శనం సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మండలంలో మొత్తం ఓటర్లు 59201 గానూ 30212 ఓటర్ల మ్యాపింగ్ చేయడం జరిగిందన్నారు. అలాగే మ్యూటేషన్ ఫర్ ట్రాన్సాక్షన్ మోటేషన ఫర్ కరెక్షన్‌కి సంబంధించి సచివాలయంలో చలానా కట్టి సంబంధిత ద్యాంకుమెంట్స్ గ్రామ రెవెన్యూ అధికారులకు అందించాలన్నారు. ఇందులో ఎవరైనా డబ్బులు వసూలు చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఉచిత గుండె పరీక్ష మోగా వైద్యశిబిరము



**గోనెగండ్ల, డిసెంబరు 19, ప్రభాతవార్త :** మండల పరిధిలోని పిల్లిగుండ్ల గ్రామంలో గౌరిగోపాల్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత మోగా వైద్యశిబిరం నిర్వహించారు. రాష్ట్ర పిఏసీ సభ్యులు, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డా.బీవీ జయనాగేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు పిల్లిగుండ్ల గ్రామంలో గౌరిగోపాల్ హాస్పిటల్ వారు ఉచిత మోగా వైద్య శిబిరం నిర్వహించినట్లు టీడీపీ మండల కన్వీనర్ తిరుపతయ్యానాయుడు,పల్లిగుండ్ల టీడీపీ గ్రామ అధ్యక్షుడు కురువ జైపాల్ తెలిపారు.వారు మాట్లాడుతూ గ్రామంలో బీపీ,షుగర్, గుండెనొప్పి, ఛాతిలో నొప్పి, గుండె దడ, అధిక కోలాస్ట్రాల్,నడుస్తే ఆయాసము,ఇసిజి వంటి పలు సమస్యలతో బాధపడుతున్న వారికి ఎమ్మెల్యే బీవీ ఉచిత వైద్యశిబిరంను ఏర్పాటు చేయడం జరిగిందని వారు తెలిపారు.ప్రజలు ఉచితంగా ఆరోగ్య శ్రీ ద్వారా వైద్యం చేయిచుకోవచ్చుని అన్నారు. మండల ప్రధాన కార్యదర్శి రమణ, క్లస్టర్ ఇంచార్జి నజీర్‌సాహెబ్,నేరుడుప్పల గ్రామ అధ్యక్షుడు శ్రీను,దావీదు, శ్రీను, తిప్పరెడ్డి, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇంటెన్స్ పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేయాలి



**కర్నూలు హాస్పిటల్, డిసెంబర్ 19 ప్రభాతవార్త:** జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో ఇంటెన్స్ పల్స్ పోలియో కార్యక్రమంపై ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. ఎల్. భాస్కర్, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా. ఉమా పాల్గొన్నారు. డా.ఎల్. భాస్కర్ మాట్లాడుతూ 2014లో భారత్‌ను పోలియో రహిత దేశంగా ప్రకటించినప్పటికీ, ఇతర దేశాల్లో ఇంకా పోలియో కేసులు నమోదవుతున్నందున ముందుజాగ్రత్తగా ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని తెలిపారు. ఆదివారం పోలియో బూత్‌లలో, సోమ-మంగళవారాల్లో ఇంటింటికి వెళ్లి 0-5 సంవత్సరాల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేస్తామని చెప్పారు. జిల్లాలో 1,630 పోలియో బూత్‌లు ఏర్పాటు చేసి 3,51,164 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేయనున్నట్లు తెలిపారు. ప్రజలందరూ స్వచ్ఛందంగా పాల్గొని పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డెమో ప్రకాష్ రాజు, హెచ్‌ఈఈవో బాబా ఫక్రుద్దీన్, డిప్యూటీ హెచ్‌ఈఓ పద్మావతి, ప్రొజెక్షన్ ఖలీల్ పాల్గొన్నారు.

## విద్యార్థులు సైన్స్ పట్ల మక్కువ పెంచుకోవాలి

**మంత్రాలయం, డిసెంబరు 19, ప్రభాతవార్త;**



విద్యార్థులు సైన్స్ సబ్జెక్టు పట్ల మక్కువ పెంచుకోవాలని మండల విద్యాధికారి రాఘున్న అన్నారు. శుక్రవారం మండలంలోని రచ్చుమర్రి గ్రామంలో ఉన్న ఏపీ మోడల్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన సైన్స్‌ఫేర్‌ను పరిశీలించారు. విద్యార్థులు తయారు చేసిన వివిధ రకాల ప్రయోగాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థులు సైన్స్ సబ్జెక్టును కష్టం అనుకోకుండా ఇష్టంగా చదవాలన్నారు. అనంతనం చిలకలడోణ హైస్కూల్‌ను తనిఖీ చేశారు. ఉపాధ్యాయుల పనితీరు, మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలన్నారు. పదో తరగతి విద్యార్థులు బాగా చదువుకుని ఉత్తీర్ణత శాతం పెంచాలన్నారు. వీరి వెంట మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ అశోక్‌నాయక్, సీఆర్‌పీ బంగారప్ప పాల్గొన్నారు.

## అమకతాడులో సుంకులమ్మ,కర్రెమ్మ జాతర ఉత్సవాలు



**క్రిష్ణగిరి, డిసెంబర్19, ప్రభాతవార్త :** మండల పరిదిలోని అమకతాడు గ్రామంలో ఈనెల 22వతేది సోమవారం నుంచి 23తేది మంగళవారం వరకు సుంకులమ్మ,కర్రెమ్మ జాతర ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగు నని గ్రామపెద్దలు తెలిపారు.సోమవారం రోజు అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం,కు ంకుమార్చన, మహానీరాజనం మహానైవేద్యాలు మంగళహారతి తీర్థప్రసాద వియోగం సాయిం కాలం కుశలన్న గురువు సమక్షంలో చెక్కభజన కార్యక్రమం నిర్వహింపబడునన్నారు.రాత్రి పౌరాణిక నాటక ప్రదర్శన నిర్వహింపబడునన్నారు. మంగళవారం రోజు ఉదయం 4.45 నుండి 5.15 నిమిషముల లోపు మహాకాళి, మహాలక్ష్మి,మహాసరస్వతి రూపసరస్వతి అస్య శ్రీ మాతా సుంకులమ్మదేవి,కర్రెమ్మదేవి తల్లికి బోనాల సమర్పణ జరుగునన్నారు. ఈ కార్య క్రమంనకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గోని కార్యక్రమంను జయప్రదం చేయాలని గ్రామ పెద్దలు,గ్రామస్తులు తెలిపారు.

## పబ్లిక్ హెల్త్ మేస్త్రీ తిక్కస్వామి మృతి



**ఆదోనీలీగల్, డిసెంబరు 19, ప్రభాతవార్త;** ఆదోని మున్సిపాలిటీ 4వ డివిజన్ పబ్లిక్ హెల్త్ మేస్త్రీ ఉసురుపాటి తిక్కస్వామి (మార్కెట్ ఏరియా) శుక్రవారం తుది శ్వాస విడిచారు. గత 15 రోజుల క్రితం గుండెపోటు రావడంతో చికిత్స నిమిత్తం బంధువులు పట్టణంలోని మధు ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్సల నుంచి కోలుకోలేక మృతిచెందినట్లు బంధువులు తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కుటుంబానికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని సంబంధితశాఖ అధికారులు, సిబ్బంది సానుభూతి తెలియజేశారు. తిక్కస్వామి మృతి బాధాకరమని వాపోయారు.

## మృతుని కుటుంబానికి విద్యుత్‌శాఖ ఆపన్నహస్తం

**ఆదోనీలీగల్, డిసెంబరు 19 , ప్రభాతవార్త;**

విద్యుత్‌శాఖకు సంబంధించి పట్టణంలోని డీ1 కార్యాలయంలో పోల్ టూ పోల్ వర్కర్‌గా పనిచేస్తున్న అంబేడ్కర్ నగర్‌కు చెందిన వెంకటేష్(55) అనే వ్యక్తి గురువారం అనారోగ్యంతో గుండెపోటుకు గురై మృతిచెందినట్లు విద్యుత్‌శాఖ అధికారులు వెల్లడించారు. శుక్రవారం వెంకటేష్ అంత్యక్రియల నిమిత్తం విద్యుత్ డీఈఈ ఎం.పురుషోత్తం ఆధ్వర్యంలో దాదాపు రూ.లక్ష ఆర్థిక సాయం అందజేసినట్లు సిబ్బంది తెలిపారు. డీ1 సెక్షన్ ఏఈ లోకేష్‌తో పాటు సిబ్బంది రూ.80 వేలు, డీఈఈ పురుషోత్తం రూ.10 వేలు, ఎస్సీఎస్టీ అసోసియేషన్ రూ.10 వేలు, వీరరాజులు (లైన్‌మెన్స్) రూ.5 వేలు అందించారు. మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందించడం జరిగిందని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తెలిపారు.

## మాల మల్లేశ్వరస్వామి సన్నిధిలో..

**- అన్నదాన కార్యక్రమానికి రూ.15 వేలు అందజేసిన కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోలినేని సూర్యనారాయణ - ఆలయ అభివృద్ధికి కృషి చేస్తాం**



**హొళగుంద, డిసెంబరు 19, ప్రభాతవార్త;** రాష్ట్రంలోనే ప్రసిద్ధిగాంచిన దేవరగట్టు మాల మల్లేశ్వరస్వామి ఆలయాన్ని శుక్రవారం అమావాస్య సందర్భంగా రాష్ట్ర టీడీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ వైకుంఠం శివప్రసాద్, కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోలినేని సూర్యనారాయణ, టీడీపీ సీనియర్ నాయులు ఈ.గోవింద్‌గౌడ్, విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోలినేని సూర్యనారాయణ దేవరగట్టు మాల మల్లేశ్వరస్వామి ఆలయంలో భక్తులకు అన్నదాన కార్యక్రమానికి ప్రతినెలా రూ.15 వేలు చొప్పున అందిస్తామని ప్రకటించారు. ముమ్ముందు కూడా ఆలయ అభివృద్ధికి తమవంతు కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో దేవరగట్టు ఆలయ కమిటీ చైర్మన్ వీరనాగప్ప, మండల కమిటీ సభ్యులు, మైనార్టీ మండలాధ్యక్షులు మొయిన్, టీడీపీ నాయకులు వీరన్నగౌడ్, లోకేష్‌నాయక్, హుసేన్‌పీరా, దీదీ నాగప్ప, సిద్ధు తదితరులు పాల్గొన్నారు.

**- ఆలయ అభివృద్ధికి కృషి చేస్తాం**



దేవరగట్టు మాల మల్లేశ్వరస్వామి వారి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని రాష్ట్ర టీడీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ వైకుంఠం శివప్రసాద్, కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోలినేని సూర్యనారాయణ పేర్కొన్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు ఆలయ చైర్మన్‌తో కలిసి కృషి చేస్తామని చెప్పారు. ప్రతిఏటా బన్ని ఉత్సవాలు ఘనంగా జరిగేలా చూస్తామన్నారు.

## పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం..



**అవుకుటౌన్, డిసెంబరు 19, ప్రభాతవార్త;** ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దామని ఉప్పలపాడు పిహెచ్సి డాక్టర్ యశ్వంత్ అన్నారు. పల్స్ పోలియో పై శుక్రవారం అవగాహన కల్పిస్తూ వైద్య సిబ్బందితో కలిసి అవుకులోని బస్టాండ్ ఆవరణంలో మానవహారం నిర్వహించారు. 05 సంవత్సరాలలోపు పిల్లలకి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని అన్నారు. ఉప్పలపాడు పిహెచ్సి పరిధిలో 3910 మంది చిన్నారులు ఉన్నారని, ఇందుకుగాను 37 బూతులను ఏర్పాటు చేశామన్నారు. ఈనెల 21న ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు పల్స్ పోలియో కార్యక్రమం జరుగుతుందని ప్రతి ఒక్కరు వారి చిన్నారులకు పోలియోచుక్కలను వేయించి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వైద్యులు యమునా, నవీన్, హెల్త్ సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## పల్స్ పోలియో కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి



**ఆత్మకూరు డిసెంబర్ 19 ప్రభాతవార్త :** రేపు నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని చిన్నపిల్లలకు సద్వినియోగం చేసుకునే విధంగా తల్లిదండ్రులు ముందుకు రావాలని అంగన్వాడి కార్యకర్త షరీఫా ఆధ్వర్యంలో శుక్రవారం మండల పరిధిలోని చరక కాలనీలో అంగన్వాడి చిన్నపిల్లలతో స్కూలు విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం డిసెంబర్ 21వ తేదీ చిన్నపిల్లలకు పోలియో రాకుండా ప్రతి చిన్నారికి రెండు చుక్కలు వారి జీవితానికి వెలుగు ఇస్తుందని తెలిపారు అంగన్వాడి కేంద్రాలు, పాఠశాలలో, ఆరోగ్యశాఖ ఉపకేంద్రాలలో నిర్వహించే పోలియో కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకునే విధంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూర్ ల విద్యార్థినీ విద్యార్థులు అంగన్వాడి చిన్నారులు తదితరులు పాల్గొన్నారు

## రైతులకు అందుబాటులో యూరియా, డీఏపీ

**- గడివేముల పీఏసీసీఎస్ చైర్మన్ దేశం సత్యనారాయణరెడ్డి - రైతులు సద్వినియోగం చేసుకోవాలి**

**గడివేముల, డిసెంబరు 19, ప్రభాతవార్త;**



గడివేముల మండల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో యూరియా, డీఏపీ నిల్వలు అందుబాటులో ఉన్నాయని, వాటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ దేశం సత్యనారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన స్థానిక కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌లో ఈ సంవత్సరానికి గానూ గడివేముల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో యూరియా 357.9 మట్రిక టన్నులు, డీఏపీ 408 మెట్రిక్ టన్నులు, 20-20-0-13లు 82 మెట్రిక్ టన్నులు, 10-26-26లు 36 మెట్రిక్ టన్నుల ఎరువులను రైతులకు అందజేశామన్నారు. రబీ సీజన్‌కు గానూ 36 మెట్రిక్ టన్నుల డీఏపీ, ఆరు మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉన్నాయని, ప్రతిఒక్క రైతుకు మూడు బ్యాగుల చొప్పున యూరియాను అందజేస్తున్నామన్నారు. అలాగే ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘంలో అవుట్ స్టాండింగ్ లోన్‌లు, రైతు మిత్ర రూ.2 కోట్లు, ఎల్‌టీ రుణాలు రూ.3 కోట్లు, రైతు నేస్తం కింద రూ.9 కోట్లు రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు. త్వరలోనే రైతులకు అందుబాటులో గోల్డ్ రుణాల సేవలను కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. మండలంలోని ప్రతి రైతుకు ఇబ్బందులు తలెత్తకుండా యూరియాను అందజేసేలా చర్యలు తీసుకుంటామన్నారు.

# పట్టాలు ఇచ్చారు కానీ.. భూమి లేదని..!



**ఆదోని డిసెంబర్ 19 ప్రభాతవార్త :**
పట్టాలు ఇచ్చారు కానీ భూమిలేదని ఆదోని పట్టణవాసులు ఎమ్మెల్యే కార్యాలయం సమీపంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమానికి కార్బన్ పేట ప్రాంతానికి చెందిన పలువురు బాధితులు వచ్చి తమ బాధను తెలియజేశారు. సంవత్సరాలుగా తాము ఎదుర్కొంటున్న అన్యాయంపై తమ ఆవేదనను వారు ప్రజా దర్బార్ వేదికగా వ్యక్తం చేశారు. బాధితుల కథనం ప్రకారం, 2008 సంవత్సరంలో తమకు స్థలాలు కేటాయిస్తామని చెప్పి ఒక్కొక్కరి నుంచి రూ. 2,100/ చొప్పున డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో డబ్బులు తీసుకున్నారని తెలిపారు. అనంతరం చాలా కాలం గడిచిన తరువాత, 2023 మార్చి 27వ తేదీన వైసీపీ కార్యాలయంలో వారికి పట్టాలు ఇచ్చినట్లు చెప్పారు. ఆ సమయంలో రైల్వే ట్రాక్ సమీపంలో, ఈఎస్ఐ హాస్పిటల్ బ్యాక్ సైడ్ ప్రాంతంలో ఉన్న భూములేనని వైసీపీ నాయకులు తమకు వివరించారని వారు తెలిపారు. అయితే, పట్టాలలో మూడు సెంట్ల స్థలం ఉన్నట్లు చూపించినప్పటికీ, వాస్తవంగా ఫీల్డ్‌లో చూసినప్పుడు కేవలం ఒకటిన్నర సెంట్ మాత్రమే ఉన్నట్లు బయటపడిందని బాధితులు వాపోయారు. అంతేకాకుండా, ఒకే పట్టాను ఆధారంగా తీసుకుని రెండు లేదా మూడు పట్టాలుగా చూపిస్తూ డబుల్ పట్టాలు, దొంగ పట్టాలు తయారు చేశారని ఆరోపించారు. ఈ కారణంగా తమకు తీవ్రంగా అన్యాయం జరిగిందని, మోసపోయామని బాధితులు కన్నీళ్లతో తెలిపారు. ప్రజా దర్బార్ రోజున ఎమ్మెల్యే స్థానికంగా లేకపోవడంతో, బాధితులు తమ సమస్యను అక్కడికి వచ్చిన బీజేపీ నాయకులు కునిగిరి నీలకంఠ, ఆదూరి విజయ్ కృష్ణ, మధుసూదన శర్మ, ఉపేంద్ర కుమార్ తదితరులకు వివరించారు. బీజేపీ నాయకులు బాధితుల మాటలను శ్రద్ధగా విని, ఈ విషయాన్ని వెంటనే ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి, బాధితులకు తప్పకుండా న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. బాధిత ప్రజలకు న్యాయం జరిగే వరకు ఈ అంశాన్ని వదిలిపెట్టబోమని, అవసరమైతే అధికారులను ప్రశ్నించి, చట్టపరమైన మార్గంలో ముందుకు తీసుకెళ్తామని బీజేపీ నాయకులు స్పష్టం చేశారు. ప్రజా దర్బార్ వేదికగా ప్రజల సమస్యలు నేరుగా బయటకు రావడం ప్రజాస్వామ్యానికి మంచి సంకేతమని, ఇలాంటి అన్యాయాలపై నిరంతరం పోరాటం కొనసాగుతుందని వారు తెలిపారు.

# ప్రభుత్వ వైఫల్యాలను ఎండ కట్టిన.. ఎస్.వి. మోహన్ రెడ్డి



**కర్నూలు అర్బన్ డిసెంబర్ 19 ప్రభాతవార్తా :**
రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇన్ని నెలలు గడుస్తున్నా ప్రజలకు ఒక్క హామీ కూడా అమలు కాలేదని కర్నూల్ జిల్లా వైఎస్ఆర్సీపీ అధ్యక్షుడు మరియు కర్నూల్ ఇంచార్జి ఎస్.వి. మోహన్ రెడ్డి తీవ్ర స్థాయిలో విమర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడుతూ "పేదలకు విద్య, వైద్యాన్ని దూరం చేయడమే ఈ ప్రభుత్వ అసలు అజెండా. ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడం అంటే పేదల భవిష్యత్తును వేలం వేయడమే" అని మండిపడ్డారు. "కోటి సంతకాల ఉద్యమం ప్రజల ఆక్రోశానికి ప్రతీక. ఇది రాజకీయ కార్యక్రమం కాదు.. ప్రజల మనుగడ కోసం చేసిన పోరాటం" అని స్పష్టం చేశారు. "ఇంత పెద్ద ఎత్తున ప్రజలు సంతకాలు చేసి వినతిపత్రాలు ఇచ్చినా ప్రభుత్వం నోరు విప్పకపోవడం దుర్మార్గం" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకపోతే, రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం. అవసరమైతే కేంద్రం దాకా ఈ పోరాటాన్ని తీసుకెళ్తాం" అని హెచ్చరించారు. "చంద్రబాబు నాయుడు చరిత్ర నుంచి పాఠాలు నేర్చుకోవాలి. ప్రజలతో ఆడుకుంటే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారు" అని ఘాటుగా వ్యాఖ్యానించారు. కూటమి ప్రభుత్వం గుర్తుంచుకోవాల్సిన అంశం "వైఎస్సార్‌సీపీ ప్రజల పక్షాన నిలబడుతుంది. పేదల హక్కుల కోసం చివరి శ్వాస వరకు పోరాడుతుంది" అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్న కాంటీన్ సందర్శించిన రీజినల్ డైరెక్టర్ నాగరాజ్.



**ఆదోని డిసెంబర్ 19 ప్రభాతవార్త :**
పట్టణంలోని ప్రభుత్వం పేద ఐదు రూపాయలకే ప్రజలకు అందిస్తున్న అన్న క్యాంటీన్లో నాణ్యత పై శుక్రవారం రీజినల్ డైరెక్టర్ నాగరాజు సందర్శించి అన్న క్యాంటీన్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల కందిస్తున్న అన్నాన్ని నాణ్యతగా అందించాలని సిబ్బందికి సూచించారు అదేవిధంగా మున్సిపాలిటీని సందర్శించి పట్టణ చివర్లో సిరుగుంబ బైపాస్ నందు ఉన్న డంపింగ్ యార్డ్ ను అలాగే పురపాలక సంఘం నందు పలు వార్డుల శానిటేషన్ పనులపై ఆరా తీశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కృష్ణ ఇంజనీరింగ్ అసిస్టెంట్ అసిస్టెంట్ కమిషనర్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీ చౌడేశ్వరి అమ్మవారికి పల్లకి సేవ



**బనగానపల్లె డిసెంబర్ 19 ప్రభాతవార్త :**
మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు శుక్రవారం సందర్భంగా అమ్మవారి పల్లకి సేవ వైభవంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమం లో భాగంగా ఆలయ సిబ్బంది, పూజారులు మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా జిల్లాస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్

**- 2025 ప్రారంభించిన ఎన్ఎండి ఫయాజ్**

**నంద్యాల, డిసెంబరు 19, ప్రభాతవార్త ప్రతినిధిః**



పట్టణంలోని ఎస్పీజి హైస్కూల్ అవరణలో శుక్రవారం జిల్లాస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ -2025 ఘనంగా నిర్వహించారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీడీపీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈసందర ్భంగా ఫయాజ్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికితీసేందుకు ఇలాంటి సైన్స్ ఎగ్జిబిషన్ ఎంతో దోహదపడతాయన్నారు. ఆధునిక కాలంలో సాంకేతిక విజ్ఞానం ప్రాముఖ్యతను వివరిస్తు విద్యార్థులు శాస్త్రీయ దృక్పదాన్ని అలవర్చుకొని నూతన అవిష్కరణలవైపు అడుగులు వేయాలని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా నలుమూలల నుండి విద్యార్థులు ప్రదర్శించిన వైజ్ఞానిక నమూనాలు ప్రతిభావంతంగా ఉన్నాయని ఆయన అభినందించారు. ఈప్రదర్శనలో విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ, పునరుత్పాదకశక్తి, అంతరిక్ష విజ్ఞానం మరియు నిత్యజీవితంలో సైన్స్ అప్లికేషన్లకు సంబంధించిన పలు అసక్తికరమైన ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఈకార్యక్రమంలో డీఈవో జనార్ధన్‌రెడ్డి, ఎంఈవో బ్రహ్మం నాయక్, వివిధ పాఠశాలల ప్రధానోపాధా ్యయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళలు, చిన్నపిల్లలపై జరుగుతున్న నేరాలను అరికట్టండి



**కోవెలకుంట్ల, డిశంబరు 19,ప్రభాతవార్త :**
స్టేషన్ పరిదిలో మహిళలు,చిన్న పిల్లలు,రోడ్డు ప్రమాదాలను అరికట్టడములో దృష్టి పెట్టాని డియసి ప్రమోద్ అదేశించారు. శుక్రవారము రాత్రొ 7గంటల సమయంలో అళ్లగడ్డ డియస్‌పి ప్రమోద్ కోవెలకుంట్ల పోలీసు స్టేషన్‌ను అకస్మికంగా తనికీ చేశారు ఈసందర్బముగా అయనకు పోలీసు గౌరవ వందనము చేశారు. అనంతరము అయనస్టేషన్ లొఓని రికార్డులను పరిశీలించారు అనంతరము మాట్లా డుతూ స్టేషన్ పరిదిలో రోడ్డు ప్రమాదాలు, మహిళలు, చిన్న పిల్లలపై జరుగుతున్న అగాయిత్యాలను నివారించడానికి కృషి చేయా లని అదేశాలు జారీ చేశారు. ఈయన వెంట సిఐ హను మంతు నాయక్ ఉన్నారు.



# జిల్లా హెడ్ పోస్టాఫీసు ఎదుట.. కాంగ్రెస్ పార్టీ నిరసన



**కర్నూలు డిసెంబర్ 19 ప్రభాతవార్త ప్రతినిధి:**
జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ అగ్రనాయకులు రాహుల్ గాంధీ, సోనియా గాంధీ ని నిర్దోషులుగా ప్రకటించిన నేపథ్యంలో, ఈ నిర్ణయానికి మద్దతుగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు శ్రీమతి వైయస్ షర్మిలా రెడ్డి ఆదేశాల మేరకు, కర్నూలు జిల్లా ప్రధాన తపాలా కార్యాలయం ముందు సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని భాష ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. జిలాని భాష మాట్లాడుతూ సుబ్రమణ్య స్వామి నేషనల్ హెరాల్డ్ కేసు తప్పుడు కేసు అని సోనియా గాంధీ రాహుల్ గాంధీ పైన పెట్టిన కేసు తప్పుడు కేసు అని ధర్మాసనం కొట్టివేయడం జరిగిందని ఆరు మిలియన్ డాలర్ల అవినీతి జరిగిందని సుబ్రహ్మణ్యస్వామి కేసు పెట్టారని అది తప్పుడు కేసని కోర్టు నిర్ధారించిందని బిజెపి ఇలాంటి కక్ష సాధింపు చర్యలు మాని దేశాభివృద్ధికి పాటుపడాలని, కాంగ్రెస్ పార్టీ తరఫున కోరుచున్నామని రాహుల్ గాంధీ సోనియా గాంధీ గారి కుటుంబం త్యాగాల కుటుంబమని దేశాన్ని పాలించిన కుటుంబమని అలాంటి కుటుంబం నుండి వచ్చిన వారు మోసం చేస్తారా అంటే ఎవరూ నమ్మరని బిజెపి చిల్లర రాజకీయాలు ఇప్పటికైనా మానేసి దేశాభివృద్ధిపై దృష్టి పెట్టాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుందని జిలాని భాష హితవు పలికారు. ముందుగా నాయకులు కార్యకర్తలు పార్టీ కార్యాలయం నుండి స్థానిక ప్రధాన తపాలా కార్యాలయం వరకు ర్యాలీగా బయలుదేరి కార్యాలయం ముందు "సత్యమేవ జయతే" "అబద్ధం ఓడింది న్యాయం గెలిచింది" రాహుల్ గాంధీ పై అక్రమ కేసులు, బిజెపి కుట్రలు నశించాలి కేంద్ర దర్యాప్తు సంస్థల దుర్వినియోగం నశించాలి, గాంధీ కుటుంబం పై కక్ష సాధింపు, బిజెపి ప్రభుత్వానికి పతనం, జోహార్ మహాత్మా గాంధీ వర్ధిల్లాలి సోనియా గాంధీ నాయకత్వం, దేశాన్ని రక్షించేది కాంగ్రెసే అనే నినాదాలు చేశారు. దేశానికి రాహుల్ గాంధీ, సోనియా గాంధీ నాయకత్వం వర్ధిల్లాలి అని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు కోఆర్డినేటర్ అనంతరత్నం మాదిగ, ఐఎన్టియుసి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ఎం ఖాద్రి భాష, ఓబీసీ సెల్ జిల్లా చైర్మన్ డివి సాంబశివుడు, మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, యూత్ కాంగ్రెస్ జిల్లా చైర్మన్ బి మహేంద్ర నాయుడు, కిసాన్ కాంగ్రెస్ జిల్లా చైర్మన్ ఎ సూర్య ప్రకాష్ రెడ్డి, పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ, కాంగ్రెస్ నాయకులు జి వెంకటస్వామి, డబ్ల్యు సత్యరాజు, బి సుబ్రహ్మణ్యం, షేక్ మాలిక్ భాష, వార్డు ఇన్చార్జీలు ఎన్ సుంకన్న, హుస్సేన్ భాష మరియు దస్తగిరి మొదలగు వారు పాల్గొన్నారు.

## రూపాల సంగమేశ్వర జగన్నాథ గట్టు అభివృద్ధికి ప్రభుత్వం సంపూర్ణ సహకారం



**కర్నూలు విద్య, డిసెంబరు 19, ప్రభాతవార్తః**
విశ్వహిందూ పరిషత్ బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో జనవరి 3 పౌర్ణమి నాడు దిన్నెదేవరపాడు శివారులోని రూపాల సంగమేశ్వరస్వామి జగన్నాథ గట్టు వద్ద వెలసిన 67 అడుగుల శ్రీఅభయాంజనేయస్వామి విగ్రహం సమీపంలో జరిగే శ్రీహనుమత్ ధర్మజ్యోతి మహోత్సవాని ్న భక్తులందరు పాల్గొని విజయవంతం చేయాలని కోడుమూరు శాసన సభ్యులు బొగ్గుల దస్తగిరి పిలుపునిచ్చారు. ఈసందర్భంగా శుక్రవారం ఎమ్మెలే ్య చేతుల మీదుగా ప్రచార పోస్టర్ విడుదల చేశారు. రూపాలసంగమేశ్వర జగన్నాథ గట్టు అభివృద్ధికి ప్రభుత్వం సంపూర్ణ సహకారం ఇస్తుందని ఆయన హామి ఇచ్చారు. అమవాస్యసందర ్భంగా శుక్రవారం శ్రీఆభయాంజనేయస్వామి విగ్రహం వద్ద నిర్వహించిన అభిషేకార్చనలు, మన్యసూక్తి హోమం, విశేషపూజలకు ముఖ్యఅతిథిగా హాజరయిన ఎమ్మెల్యే బొగ్గు ్ల దస్తగిరి తమ చేతుల మీదుగా జనవరి 3 పౌర్ణమి నాడు జరిగే శ్రీహనుమత్ ధర్మజ్యోతి ప్రచార పోస్టర్, కరపత్రాలు విడుదల చేశారు. ఈసందర ్భంగా ఆయన మాట్లాడుతూ లోక కళ్యాణం, ధర్మరక్షణకు నిర్వహిస్తున్న ఈమహోత్సవానికి, రూపాల సంగమేశ్వరస్వామి జగాన్నాథగట్టు అభివృద్ధికి ప్రభుత్వం తరుపు సహకారం ఉంటుందన్నారు. విశ్వహిందూ పరిషత్ విశేష సంపర్క్ విభాగం రాష్ట్ర ప్రముఖ్ తూముకుంట ప్రతాపరెడ్డి మాట్లాడుతూ జి పుల్లారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జి రాఘవరెడ్డి తన సొంత నిధులతో నిర్మించిన శ్రీఆభయాంజనేయస్వామి విగ్రహం వద్ద ప్రతిపౌర్ణమిరోజు అభిషేకార్చనలు, మన్యసూక్తహోమం సామూహిక హనుమాన్ చాలిసా అనంతరం శ్రీహనుమత్ ధర్మజ్యోతి ఉత్సవం నిర్వహిస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో బీసీ సంక్షేమసంఘం జిల్లా అధ్యక్షులు ధర్మ వీర శైవ లింగాయత్ సమాజ్ రాష్ట్ర నాయకులు చంద్రశేఖర్, వికలాంగుల సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు రామాంజనేయులు, విశ్వహిందూ పరిషత్ నాయకులు శివకోటి, చంద్రశేఖర్, బజరంగ్ దళ్ నాయకులు శివ సాయినాద్, గుజరాతి సురేష్, వడ్డె రాము తదితరులు పాల్గొన్నారు.

## బైర్లూటి ముర్తుజావలి దర్గాకు అటవీ శాఖ అధికారుల నిబంధనలు తొలగించండి

**: దర్గా దగ్గరికి వెళ్లే భక్తులకు అటవీ శాఖ అధికారులు అవకాశాలు కల్పించండి**
**: ఆత్మకూరు డిప్యూటీ డైరెక్టర్ తో బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యురాలు మోమిన్ షబానా**





**ఆత్మకూరు డిసెంబర్ 19 ప్రభాతవార్త :**
ఎన్నో సంవత్సరాల నుంచి బైర్లూటి చెంచుగూడెం సమీపంలో తెలిసిన ముర్తుజావలి దర్గాకు వెళ్లే భక్తుల మనోభావాలు కాపాడే విధంగా అటవీ శాఖ అధికారులు నిబంధనలు తొలగించే విధంగా చొరవ తీసుకోవాలని బిజెపి పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యురాలు మోమిన్ షబానా శుక్రవారం ఆత్మకూరు వన్యప్రాణి డిప్యూటీ డైరెక్టర్ విగ్నేష్ అప్పావో తో కలిసి ముఖాముఖిగా మాట్లాడారు ప్రతి సోమవారం, గురువారం, ముర్తుజావలి దర్గాకు వెళ్లి మొ క్కులు తీర్చుకుంటున్న భక్తులకు అటవీ శాఖ అధికారుల నిబంధనలో లేకుండా చొరవ తీసుకోవాలని విన్నపించారు దర్గాకు చెందిన కమిటీ సభ్యులతో కలిసి ఆమె డిప్యూటీ డైరెక్టర్ తో ముఖాముఖిగా సమావేశమై ఎక్కడ ఎదురవుతున్న సమస్యల్ని అటవీ శాఖ అధికారుల తీసుకురావడం జరిగిందన్నారు ఈ మధ్యకాలంలో అటవీ శాఖ అధికారులు వన్య ప్రాణుల సంరక్షణ కొరకు కొత్త నిబంధనలు ఉంచిన విషయాన్ని దృష్టిలో ఉంచుకొని కమిటీ చెప్పిన పిలుపుమేరకు అటవీ శాఖ అధికారులతో ప్రత్యేకించి మాట్లాడారు దర్గాకు వెళ్లే భక్తులకు అటవీ శాఖ అధికారుల సహాయ సహకారాలు ఉంటాయని డిప్యూటీ డైరెక్టర్ బిజెపి పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు మోమిన్ షబానాకు భరోసా కల్పించడంతో వెంటనే దర్గా కమిటీ సభ్యులు అటవీ శాఖ అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు భక్తుల మనోభావాలు కాపాడుతూ సామరస్యంగా సమస్యను అటవీ శాఖ అధికారులతో మాట్లాడిన మోమిన్ షబానాకు దర్గా కమిటీ బృందం ప్రత్యేక అభినందనలు తెలియజేశారు

# ఏపీకే ఫైల్‌లను.. క్లిక్ చేయవద్దు..!

**సైబర్ నేరగాళ్ళ వలలో పడవద్దు : జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్**

**నంద్యాల, డిసెంబరు 19, ప్రభాతవార్త ప్రతినిధిః**
క్రిస్మస్ గిఫ్ట్, న్యూఇయర్ గిఫ్ట్ అంటూ సైబర్ నేరగాళ్లు చేసే మోసాల బారిన పడవద్దని ఎప్పటికప్పుడు మారుతున్న సమాజంలోని పరిస్థితులకనుగుణంగా సైబర్ నేరగాళ్ళ వారి నేర విధానాన్ని మార్చుకుంటూ ప్రజలను మోసం చేయడానికి కొత్త కొత్త మార్గాలను ఎంచుకుంటున్నారని నంద్యాల జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ సునీల్ షొరాన్ ప్రజలను హెచ్చరించారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పండుగ సీజన్ ప్రారంభమైన వెంటనే అన్‌లైన్ షాపింగ్ ప్లాట్‌ఫారంలో విపరీతమైన విక్రయాలు ప్రారంభమవుతున్నాయని కొంత మందికి గిఫ్ట్ అంటూ వాట్సాప్, ఇమెయిల్‌లో సందేశాలు లింకులు వస్తుంటాయని ఆ లింకులను క్లిక్‌చేసి మోసపోవద్దు. ఎట్టిపరిస్థితుల్లో అపరిచిత నుంచి వచ్చిన లింకులపై, ఏపీకే ఫైల్ క్లిక్ చేయవద్దని, మీ వ్యక్తిగత సమాచారం, పాన్‌కార్డు నంబరు, పాన్‌కార్డులు ఫోటోలు అపరిచిత లింకులలో పంచుకోవద్దు. అన్‌లైన్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని ఒకవేళ ఏదైనా సైబర్ నేరానికి గురైతే వెంటనే సంబంధిత దగ్గరలోని పోలీస్‌స్టేషన్‌కి వెళ్లి ఫిర్యాదుచేయాలని లేదా సైబర్ హెల్ప్‌లైన్ నం.1930 మరియు మీ దగ్గరలోని పోలీస స్టేషన్ నంబర్‌క గానీ కాల్‌చేయాలని లేదా నేషనల్ సైబర్ క్రైం రిపోర్టింగ్ పోర్టల్ డబ్ల్యూడబ్ల్యు. సైబర్‌క్రైమ్. జిఓవి. ఇన్ లో ఫిర్యాదుచేయాలని నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షొరాన్ తెలిపారు.

## ఈ నెల 19 నుండి 25 వ తేదీ వరకు సుపరిపాలన వారోత్సవాలు

**: అన్ని మండల కార్యాలయాల్లో ఫిర్యాదుల స్వీకరణకు స్పెషల్ డెస్క్ లు ఏర్పాటు జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**


**కర్నూలు, డిసెంబర్ 19 ప్రభాతవార్త ప్రతినిధి:**
ఈ నెల 19 నుండి 25 వ తేదీ వరకు సుపరిపాలన వారోత్సవాలను నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు. సుపరిపాలన వారోత్సవాలు గ్రామాల వైపు పరిపాలన కార్యక్రమంలో భాగంగా అన్ని మండల కార్యాలయాల్లో ఫిర్యాదుల స్వీకరణకు స్పెషల్ డెస్క్ లు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ నెల 19 నుండి 25 వ తేదీ వరకు గుడ్ గవర్నెన్స్ వీక్ గ్రామాల వైపు పరిపాలన (ప్రశాసన్ గావోం కి ఓర్)ను నిర్వహించనున్న సందర్భంగా శుక్రవారం నుండి జిల్లాలో ఈ కార్యక్రమం ప్రారంభమైందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజలకు మరింత మెరుగైన, నాణ్యమైన సేవలు చేరువ చేయడమే సుపరిపాలన వారోత్సవాల ముఖ్య ఉద్దేశం అని, మండల కార్యాలయాల్లో ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించేందుకు స్పెషల్ డెస్క్ లు ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకుని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## గ్రీవెన్స్ కార్యక్రమంలో ఎమ్మేల్యే కు వినతుల వెల్లువ



**నందికొట్కూరు,డిసెంబరు 19, ప్రభాతవార్త:**
పట్టణంలోని మండల పరిషత్ భవనం నందు నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో (గ్రీవెన్స్) ప్రజలు తమ సమస్యలు పరిష్కారించాలని కోరుతు వివిధ గ్రామాల నుండి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మేల్యే గిత్తా జయసూర్య మాట్లాడుతు సమస్యల పరిష్కారానికి గ్రీవెన్స్ చక్కకటి అవకాశమని, అన్ని పరిశీలించి వెంటనే సంభంధిత అధికారుల ద్వారా సమస్యలు పరిష్కారం చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో సుబ్రమణ్యం శర్మ, వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, వీఆర్వోలు, పాల్గొన్నారు.

## 2 కోట్ల 26. లక్షల రూపాయలు మోసం చేశారంటూ ఫిర్యాదు



**ఆదోని క్రైమ్ డిసెంబర్ 19 ప్రభాతవార్త :**
ఆదోని త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో సీతారాం నగర్ కాలనీకి చెందిన ధనలక్ష్మి అనే మహిళ ఫిర్యాదు బసాపురం రోడ్డులో పీవీసి పైపుల ఫ్యాక్టరీ నిర్మాణం కొరకు మరియు మిషనరీ, 1కోటి 5 లక్షల ఆర్ టి జి ఎస్ ద్వారా 30 లక్షలు నగదు రిజ్వాన్ ,ఏ ఆర్ ఇంజనీరింగ్ వర్క్స్ 90.50 రెహమాన్ కు ఫ్యాక్టరీ కోసం లోను ఇప్పిస్తానని మోసానికి పాల్పడ్డారు వీరిద్దరి పై క్రైమ్ నెంబర్ 107/2025 అండర్ సెక్షన్ 336(3), 340(2) 318(4), 75(2) 351(3) ఆర్/డబ్ల్యూ 3(5) బి ఎన్ ఎస్ . కేసు నమోదు, పూర్తి వివరాలు ఇన్వెస్టిగేషన్ తెలియాల్సి ఉంది 3 టౌన్ సీఐ రామలింగమయ్య తెలిపారు

## పెండింగ్ కేసుల పరిష్కారానికై కృషి చేయాలి

**- డి.ఎస్పీ బి.వెంకటరామయ్య**



**తుగ్గలి,డిసెంబరు 19,ప్రభాతవార్త:**
నేర విచారణ మరింత సమర్థవంతంగా చేయడంతో పాటు కేసులను సత్వరమే పరిష్కారించే విధంగా సమర్థవంతంగా పని చేయాలని పత్తికొండ డి.ఎస్.పి. బి.వెంకటరామయ్య తెలిపారు. శుక్రవారం జొన్నగిరి పోలీసు స్టేషన్ ను డిఎస్పీ అకస్మిక తనిఖీ చేశారు. రికార్డులు మరియు కేసుల పురోగతిని క్షుణ్ణంగా పరిశీలించి సిబ్బందికి సలహాలు సూచనలు చేశారు. పోలీసు స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వివిధ సమస్యలతో పోలీసు స్టేషన్ కు వచ్చే భాధితులకు న్యాయం చేకూర్చే విధంగా భాధ్యతగా మెలగాలని ఆయన సూచించారు. రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, పోలీసు స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి ఒక్కరు విధుల పట్ల నిష్పక్షపాతంగా వ్యవహారిస్తూ ప్రజలకు సేవలను అంధించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ రూరల్ సి.ఐ.పులిశేఖర్, ఎస్సై మల్లికార్జున పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మాభాష హజరత్ మృతి ఆత్మకూరు మైనార్టీలకు తీరని లోటు

**ఆత్మకూరు డిసెంబర్ 19 ప్రభాతవార్త**



ఎంతోమంది మైనార్టీ విద్యార్థులకు ఉర్దూ అరబిక్ భాషల్లో చదువు చెప్పి దాదాపుగా 200 మందికి పైగా మద్రాసాలో విద్యార్థులకు చదువు అందించి అనారోగ్యముతో మృతి చెందిన పండితుడు, గొప్ప గురువు, మదర్సా మదీనతుల్ ఉలూమ్ అరబిక్ కళాశాల మాజీ సూపరింటెండెంట్ మజ్లిస్‌ఎఉలమా వలీమా ఆత్మకూర్ పోషకుడు హజ్రత్ మోలానా మహబూబ్ బాషా సాహెబ్ సిరాజీ రషాది శుక్రవారం రాత్రి 3 గంటలకు దీర్ఘకాల అనారోగ్యంతో మృతి చెందారు ఆయనకు సంతాపం తెలిపేందుకు పలువురు ప్రముఖులు పట్టణ మైనార్టీ సోదరులు పెద్ద ఎత్తున చివరిసారిగా జనసీరాజనం మధ్యన కన్నీటి వీడ్కోలు పలికారు పెద్ద మసీదు నుంచి కబ్రిస్తాన్ వరకు మైనార్టీ సోదరులు అభిమానులు ఆత్మీయులు తరలివెళ్లి వీడ్కోలు పలికారు అల్లాహ్ కు చెందినది మేము అల్లాహ్ వైపునకే తిరిగి వెళ్తాము. అల్లాహ్ మీ అందరి సేవలను స్వీకరించుగాక, హజ్రత్ వాలాను క్షమించుగాక, అతని స్థాయిని పెంచుగాక, అతని కుటుంబానికి అతను చదువు చెప్పిన విద్యార్థులందరికీ సహనాన్ని ప్రసాదించుగాక, ప్రతిఫలంగా మీకు ప్రతిఫలాన్ని ప్రసాదించుగాక. అంటూ మైనార్టీ సోదరులు అల్లాను ప్రార్థించారు